RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ తల్లి
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:38 MONDAY,JULY 6,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :38 సోమవారం, జూలై 6, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో
# సీఎం రేవంత్ రెడ్డి భేటీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి: జూలై 13 :** జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు కీలక చర్యలు చేపట్టామని వ్యాఖ్యానించారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని సీఎం వ్యాఖ్యానించారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్ స్కూల్లోనే అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న ప్రాంతంలో మిగతా2లో

## వర్షాల కోసం దరిద్ర దేవతను ఊరి నుంచి సాగనంపిన జనం..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించే జెట్టక్క ఉత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. గ్రామంలో దరిద్రం, అశుభాలు తొలగిపోయి ఐశ్వర్యం, సిరిసంపదలు వెల్లివిరియాలనే ఆకాంక్షతో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత చీపుర్లు, పనికిరాని వస్తువులను ఊరేగింపుగా గ్రామ శివారు వరకు తీసుకెళ్లి సంప్రదాయ ఆచారాలను పాటించారు. మంచి వర్షాలు కురిసి రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, గ్రామంలో సుఖశాంతులు మిగతా2లో

## సింగరేణి అధికారుల సమస్యలపై సత్వరమే సానుకూల నిర్ణయం తీసుకోండి

**సింగరేణి యాజమాన్యానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సుమారు 2,200 మంది అధికారులకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. కోల్ ఇండియా సంస్థల మాదిరిగా సింగరేణి అధికారుల మిగతా2లో

## కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకుంటున్నారా..?

**ఈసీ కొత్త రూల్స్.. ఇకపై ఆ వివరాలు తప్పనిసరి..**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకుంటున్నారా.. అయితే మీకు అలర్ట్. ఈసీ ఆన్‌లైన్ దరఖాస్తు ఫారంలో కీలక మార్పులు చేసింది. ఫారం 6లో కొత్త విభాగం జోడించింది. గత ఎస్ఐఆర్‌లో మీ కుటుంబసభ్యుల వివరాలకు సంబంధించిన ఆప్షన్ ఒకటి చేర్చారు18 ఏళ్ల మిగతా2లో

## 'సింగరేణి భరోసా యాత్ర' ప్రారంభించిన తెలంగాణ బీజేపీ



- తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం
- హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రారంభం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)కు కేంద్ర ప్రభుత్వం తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెలంగాణ బీజేపీ సోమవారం 'సింగరేణి భరోసా యాత్ర'ను ప్రారంభించింది. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మిగతా2లో




## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

2



## భారత్--న్యూజిలాండ్ వ్యూహాత్మక భాగస్వామ్యానికి BAPS వారధి..

**మోదీ పర్యటనతో మరింత బలపడిన ద్వైపాక్షిక సంబంధాలు**

భారత్ న్యూజిలాండ్ సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన చారిత్రాత్మకంగా నిలిచింది. మిగతా2లో

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్ మౌనం వీడాలి

**లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగంపై గాంధీ భవన్‌లో ఫోటో ప్రదర్శన**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఇప్పుడు ప్రజలకు సమాధానం చెప్పకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూరి వెంకట్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా కేసీఆర్ కాళేశ్వరంగా మార్చారో వివరిస్తూ, అందుకు సంబంధించిన సాక్ష్యాలను గాంధీ భవన్‌లో ప్రత్యేక ప్రదర్శన మిగతా2లో

## రుతుపవనాలు ముఖం చాటేశాయా?

**తెలుగు రాష్ట్రాల్లో 40 డిగ్రీలు దాటుతున్న ఎండలు..**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** చైనాలోని బావి తుఫాన్ ప్రభావంతో భారత రుతుపవనాలపై ప్రతికూల ప్రభావం పడుతున్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. మిగతా?12లో



## గల్ఫ్‌లో యుద్ధ జ్వాలలతో ఒక్కసారిగా పెరిగిన క్రూడాయిల్ ధరలు

- అమెరికా-ఇరాన్ ఘర్షణ ఇతర దేశాలకు విస్తరణ
- అంతర్జాతీయ మార్కెట్లో 3 శాతానికి పైగా పెరిగిన చమురు ధరలు
- హార్మూజ్ జలసంధిలో కనిష్ఠ స్థాయికి పడిపోయిన నౌకల రవాణా



11

## షాబాద్ సామూహిక హత్యల ప్రధాన నిందితుడు రాజ్ కుమార్ మృతి

-నన్ను బాగా వాడుకుని, తప్పుడు కేసు పెట్టారు...

-అందుకే చంపుతున్నా!: సెల్ఫీ వీడియోలో రాజ్ కుమార్

-విషం తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల అనుమానం

-హత్యలకు ముందు రికార్డ్ చేసిన సంచలన సెల్ఫీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన రంగారెడ్డి జిల్లా షాబాద్ ఆరు హత్యల 2లో



12

## అధికార దాహం మీదే కేటీఆర్

**కేసీఆర్ కుటుంబ అరాచక పాలనపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజం**

రక్త దాహం, అధికార దాహం, ధన దాహం ఎవరికి ఉందో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు కేటీఆర్‌ను ఉద్దేశించి తీవ్రంగా విమర్శించారు.

# జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు కీలక చర్యలు చేపట్టామని వ్యాఖ్యానించారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని సీఎం వ్యాఖ్యానించారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్ స్కూల్లోనే అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న ప్రాంతంలో మొదటగా వీలైనన్ని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను పెంచుతున్నామని వివరించారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీలకు వారి జనాభా శాతం కంటే ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నామని సీఎం వెల్లడించారు. రాజకీయాల్లో, ఇతర రంగాల్లో కీలక స్థానాల్లో ఎస్సీలకు అవకాశాలు కల్పించామని వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి అధికారుల సమస్యలపై సత్వరమే సానుకూల నిర్ణయం తీసుకోండి

కోల్ ఇండియా సంస్థల మాదిరిగా సింగరేణి అధికారుల వేతన సవరణ, పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ ( పి ఆర్ పి) అమలుకు సంబంధించి అధికార సంఘం నాయకులు చేసిన విజ్ఞప్తులను ప్రాధాన్యంగా పరిగణించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఇటీవల ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చొరవతో తాడిచర్ల-2 బ్లాక్‌కు మైనింగ్ లీజు మంజూరు కావడంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పోషించిన కీలక పాత్రకు కృతజ్ఞతలు తెలుపుతూ సింగరేణి అధికార సంఘం నాయకులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా అధికారులకు సంబంధించిన వివిధ సమస్పలను త్వరగా పరిష్కరించేలా సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని ఆయనను కోరారు. ఈ విజ్ఞప్తులపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం ఉదయం సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ (పర్సనల్ ఍ ఫైనాన్స్) గౌతమ్ పోట్రుతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం సింగరేణి అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఇంధన భద్రతను అందించడంలో సింగరేణి కార్మికులు, అధికారులు విశేష కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అధికారుల్లో ఎలాంటి అసంతృప్తి నెలకొనకుండా వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధికార సంఘం నాయకులతో చర్చించి వారికి భరోసా కల్పించాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా రానున్న రెండు నుంచి మూడు నెలల్లో అధికారుల విజ్ఞప్తులపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, మారుతున్న ప్రపంచీకరణ పరిస్థితులు, పెరుగుతున్న పోటీని దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తి, విక్రయాల్లో సింగరేణి పోటీతత్వాన్ని మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణిని బహుముఖ రంగాల్లో విస్తరించి అంతర్జాతీయ స్థాయి సంస్థగా తీర్చిదిద్దేందుకు అధికారులు కీలక పాత్ర పోషించాలని, ఈ దిశగా అధికార సంఘం నాయకులు కూడా అధికారుల్లో సానుకూల దృక్పథం, కార్యోన్ముఖత పెంపొందించేలా కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు.

**ఉప ముఖ్యమంత్రికి సింగరేణి అధికార సంఘం నాయకుల కృతజ్ఞతలు**

సింగరేణి సుస్థిర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధనకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సింగరేణి అధికార సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి తమ సమస్యలను వివరించామని, దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి సత్వరమే పరిష్కరించాలని యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయడంపై వారు ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి అభివృద్ధి, విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి అధికారుల తరపున సంపూర్ణ మద్దతు అందిస్తూ, సంస్థ పురోగతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.

# 'సింగరేణి భరోసా యాత్ర' ప్రారంభించిన తెలంగాణ బీజేపీ

హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తదితర నేతలు ఈ రెండు రోజుల యాత్రకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఖమ్మం జిల్లాకు చేరుకున్న వారికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.ఈ యాత్రలో భాగంగా నాలుగు జిల్లాల్లోని సింగరేణి గనుల కార్మికులను కలిసి, సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించనున్నట్లు బీజేపీ నేతలు తెలిపారు. తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు వల్ల సింగరేణి దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి బలం చేకూరుతుందని, దీంతో కార్మికుల్లో విశ్వాసం పెరిగిందని రాంచందర్ రావు పేర్కొన్నారు.యాత్ర ప్రారంభానికి ముందు మాట్లాడిన రాంచందర్ రావు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ సింగరేణిని నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. ఈ కారణంగానే ప్రభుత్వ రంగ సంస్థ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రం సింగరేణిని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం చరిత్రాత్మక నిర్ణయమని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బొగ్గు బ్లాక్‌లు వేలం ద్వారా కేటాయించాల్సి ఉన్నప్పటికీ, చట్టపరమైన అవకాశాలను పరిశీలించి, న్యాయ సలహా తీసుకున్న అనంతరం మోదీ ప్రత్యేకంగా ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ట్రేడ్ యూనియన్ల విజ్ఞప్తి మేరకు తాను ప్రధానితో చర్చించి ఈ కేటాయింపును సాధించామని చెప్పారు.

# కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకుంటున్నారా..?

18 ఏళ్లు దాటినవారు లేదా ఓటు హక్కును కోల్పోయినవారు కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకుంటూ ఉంటారు. ఓటు కోసం ఎప్పుడైనా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం అందుబాటులో ఉంది. ఈసీ సిటిజన్ సర్వీసెస్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్లో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక కొత్త ఓటర్ దరఖాస్తు ఫారంను పూర్తి చేసి బీఎల్‌వోకు అందించడం ద్వారా ఆఫ్‌లైన్‌లోనూ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలంటే ఫారం 6 పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో మీ పేరు, తండ్రి పేరు, డేట్ ఆఫ్ బర్త్, అడ్రస్ లాంటి వివరాలు పూర్తి చేయడంతో పాటు అవసరమైన ప్రూఫ్స్ సమర్పించాల్సి ఉంటుంది. అయితే తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం తొలిసారిగా ఫారం 6గాలో కీలక మార్పులు చేసింది. ఆన్‌లైన్ అప్లికేషన్‌కు సంబంధించి ఒక కొత్త విభాగాన్ని చేర్చింది. మారిన ఈ కొత్త రూల్స్ ఏంటో ఒకసారి చూద్దాం.ఫారం 6లో కొత్త ఆప్షన్ ఫారం 6లో ఈసీ కొత్త విభాగం చేర్చింది. ఇక నుంచి ఓటర్ల జాబితాలోని చివరి ూ×= ప్రకారం దరఖాస్తుదారుడి తల్లిదండ్రుల హోదా గురించి వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. ఇది కేవలం ఆన్‌లైన్ ఫారానికి మాత్రమే వర్తిస్తుండగా.. ఆఫ్‌లైన్ ఫారంలో ఈ వివరాలు లేవు. 2025 నుంచి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియకు ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా 10 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఓటర్ల జాబితాల నుంచి 55.8 లక్షలకు పైగా పేర్లను తొలగించింది. ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆన్‌లైన్‌లో కొత్త దరఖాస్తులకు సంబంధించి నిబంధనల్లో మార్పులు చేసింది. కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకునేవారిపై ఇది ప్రభావం చూపనుంది

**కుటుంబసభ్యుల ఎస్ఐఆర్ వివరాలు**

ఫారం 6లో జీ, ఖ విభాగాల మధ్య ఒక కొత్త భాగాన్ని చేర్చారు. ఈ విభాగంలో మూడు ఎంపికలు కనిపిస్తాయి. "గత ూ×= ఓటర్ల జాబితాలో నా పేరు ఉంది. గత ూ×= జాబితాలో నా పేరు గానీ, నా తల్లిదండ్రుల పేరు గానీ లేదు..గత జాబితాలో నా తల్లిదండ్రులు, పూర్వీకుల పేర్లు ఉన్నాయి" అనే ఆప్షన్లు కనిపిస్తాయి. దరఖాస్తుదారుడు వీటిని పూర్తి చేస్తే కానీ తదుపరి స్టెప్‌కు వెళ్లగలుగుతారు. 2025-26లో పూర్తయిన లేదా ప్రస్తుతం పూర్తి అవుతున్న అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆన్‌లైన్ పోర్టల్‌లో దరఖాస్తుదారులకు ఈ నిబంధన కనిపిస్తుంది. దరఖాస్తుదారుడు "తన తల్లిదండ్రుల పేర్లు గత లో లేవు" అని ఎంచుకుంటే.. వారి దరఖాస్తు పరిశీలన లేదా ప్రాసెసింగ్‌పై దాని ప్రభావం ఎలా ఉంటుందనేది ఈసీ స్పష్టం చేయలేదు.

# భారత్--న్యూజిలాండ్ వ్యూహాత్మక భాగస్వామ్యానికి BAPS వారధి..

భారత్ న్యూజిలాండ్ సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన చారిత్రాత్మకంగా నిలిచింది. దీూ్రూూ స్వామినారాయణ సంస్థ, అక్షర్‌ధామ్ ఆలయం, భారతీయ ప్రవాసుల సేవా కార్యక్రమాలు రెండు దేశాల మధ్య విశ్వాసం, సంస్కృతి, ప్రజల అనుబంధాన్ని మరింత బలోపేతం చేసిన విధానాన్ని తెలుసుకోండి.ఆక్లాండ్: భారత్--న్యూజిలాండ్ సంబంధాలు మరో కీలక మైలురాయిని చేరుకున్నాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల అధికారిక న్యూజిలాండ్ పర్యటనను విజయవంతంగా ముగించగా, ఈ సందర్భంగా ఇరు దేశాలు తమ ద్వైపాక్షిక సంబంధాలను అధికారికంగా "వ్యూహాత్మక భాగస్వామ్యం " స్థాయికి తీసుకెళ్లాయి. అలాగే 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని సుమారు రూ. 35,000 కోట్లు (7 బిలియన్ న్యూజిలాండ్ డాలర్లు)కు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాయి. అయితే ఈ దౌత్య విజయానికి కేవలం రాజకీయ చర్చలే కారణం కాదు. విశ్వాసం, సంస్కృతి, ప్రజల మధ్య బంధం, ముఖ్యంగా దీూ్రూూ స్వామినారాయణ సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, రెండు దేశాల మధ్య ఏర్పడిన స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేశాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు.సేవా భావంతో ప్రారంభమైన అనుబంధం 2023 సెప్టెంబర్‌లో ఆక్లాండ్‌లోని BAPS స్వామినారాయణ మందిరంలో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు అప్పటి ప్రతిపక్ష నాయకుడు, ప్రస్తుతం న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతీయ సమాజం చేస్తున్న నిస్వార్థ సేవలను ఆయన ప్రశంసించారు. "న్యూజిలాండ్ ప్రజలకు మీరు అందిస్తున్న నిస్వార్థ సేవ, సమాజానికి చేస్తున్న సహకారం అభినందనీయం" అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన 'సేవ' (ూవఖు) అనే భారతీయ విలువను ప్రత్యేకంగా ప్రస్తావించారు.

**భారతీయ సమాజంపై ప్రశంసలు**

ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా లక్సన్ భారతీయ సమాజంతో అనుబంధాన్ని కొనసాగించారు. 2025 అక్టోబర్‌లో వెల్లింగ్టన్‌లోని దీూ్రూూ స్వామినారాయణ మందిరంలో నిర్వహించిన దీపావళి, హిందూ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఆయన.. "భారతీయ సమాజం లేకపోతే న్యూజిలాండ్ నేటి స్థాయికి చేరుకునేది కాదు. మీ సంస్కృతి, విలువలను యువతకు అందించడం దేశ భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతోంది" అని కొనియాడారుఅక్షర్‌ధామ్ సందర్శనతో మరింత బలమైన బంధం 2025 మార్చిలో క్రిస్టోఫర్ లక్సన్ 110 మంది సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో భారత పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన న్యూఢిల్లీలోని స్వామినారాయణ అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడ ఆయన మాట్లాడుతూ.. "హిందూ సమాజం న్యూజిలాండ్‌కు సాంస్కృతికంగా, సామాజికంగా, ఆర్థికంగా అపారమైన సేవలు అందించింది. మీరు మా దేశాన్ని మరింత గొప్పదిగా, సంపన్నంగా తీర్చిదిద్దారు" అని ప్రశంసించారు.

మోదీ పర్యటనతో కొత్త అధ్యాయం

40 సంవత్సరాల తర్వాత న్యూజిలాండ్‌ను సందర్శించిన తొలి భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఆక్లాండ్‌లో భారతీయ ప్రవాసులు ఘన స్వాగతం పలికారు. "కియా ఓరా మోదీ" (ఖఱు ూతీు వీశీఱ) పేరుతో నిర్వహించిన భారీ సభకు 10 వేల మందికి పైగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ కూడా పాల్గొని మోదీతో కలిసి వేదిక పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ భారతీయ తత్వాన్ని, స్థానిక మావోరీ సంస్కృతిని అనుసంధానిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఈ సభ భారతీయ ప్రవాసుల సమావేశం మాత్రమే కాదు. భారత్--న్యూజిలాండ్ స్నేహానికి ప్రతీక. మావోరీ భాషలో 'వాకా' (ఔఱఖఱ) అనేది కేవలం ఓ పడవ కాదు. అది ఒక ఉమ్మడి ప్రయాణానికి ప్రతీక. ఇప్పుడు భారత్--న్యూజిలాండ్ వాకా కలిసి కొత్త ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు. దీూ్రూూ స్పందన ఈ పరిణామాలపై దీూ్రూూ స్వామినారాయణ అక్షర్‌ధామ్, న్యూఢిల్లీ సోషల్ మీడియా ద్వారా స్పందించింది. "భారత్--న్యూజిలాండ్ వ్యూహాత్మక భాగస్వామ్య చరిత్రలో అక్షర్‌ధామ్ భాగస్వామ్యం కావడం గర్వకారణం. ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ అక్షర్‌ధామ్ సందర్శన నుంచి, న్యూజిలాండ్‌లో దీూ్రూూ కార్యక్రమాల్లో ఆయన పాల్గొనడం, తాజాగా ప్రధాని నరేంద్ర మోదీకి ఆక్లాండ్‌లో లభించిన ఆత్మీయ స్వాగతం వరకు జరిగిన ప్రతి ఘట్టం విశ్వాసం, సంస్కృతి, ప్రజల మధ్య బంధానికి నిదర్శనం. భవిష్యత్ తరాల కోసం భారత్--న్యూజిలాండ్ స్నేహాన్ని మరింత బలోపేతం చేసేందుకు దీూ్రూూ, స్వామినారాయణ అక్షర్‌ధామ్ కట్టుబడి ఉన్నాయి" అని పేర్కొంది.

భవిష్యత్తు భాగస్వామ్యానికి బలమైన పునాది

రక్షణ, సముద్ర భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో భారత్--న్యూజిలాండ్ సహకారం మరింత విస్తరించనున్న నేపథ్యంలో, గత కొన్ని సంవత్సరాలుగా విశ్వాసం, సేవా భావం, సాంస్కృతిక అనుబంధం ద్వారా ఏర్పడిన ప్రజల మధ్య బంధమే ఈ వ్యూహాత్మక భాగస్వామ్యానికి నిజమైన బలమైన పునాదిగా నిలుస్తోందని దౌత్యవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

జూన్ 16వ తేదీ నుంచి 22వ తేదీ మధ్య మొత్తం పది సెషన్లలో ఈ పరీక్షలు జరిగాయి. ఈ ఏడాది టీజీ టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,53,752 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 1,15,028 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 23,623 మంది ఇన్‌సర్వీస్ టీచర్లు, 91,405 మంది ఇతర అభ్యర్థులు ఉన్నారు. మొత్తం పరీక్ష రాసిన వారిలో 50,544 మంది అభ్యర్థులు అర్హత సాధించగా, ఉత్తీర్ణత శాతం 43.94 శాతంగా నమోదైంది. కమ్యూనిటీ వారీగా చూస్తే ూ అభ్యర్థులు 51.03 శాతం అర్హతతో అగ్రస్థానంలో నిలిచారు. అనంతరం దీజ అభ్యర్థులు 40.36 శాతం, జుఔ అభ్యర్థులు 22.43 శాతం, జనరల్ కేటగిరీ అభ్యర్థులు 20.15 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసారి పరీక్షల్లో మహిళా అభ్యర్థులు పురుషుల కంటే మెరుగైన ఫలితాలు నమోదు చేశారు. పేపర్-×లో పరీక్ష రాసిన నలుగురు ట్రాన్స్‌జెండర్ అభ్యర్థుల్లో ఇద్దరు అర్హత సాధించారు. పేపర్-II (మ్యాథ్స్) విభాగంలో 32,555 మంది మహిళలు హాజరుకాగా 12,495 మంది అర్హత సాధించారు. అదే విభాగంలో 11,567 మంది పురుషులు హాజరుకాగా 5,488 మంది క్వాలిఫై అయ్యారు. ఆరుగురు ట్రాన్స్‌జెండర్ అభ్యర్థుల్లో నలుగురు అర్హత సాధించడం విశేషం. అలాగే పేపర్-II (సోషల్ స్టడీస్) విభాగంలో 23,008 మంది మహిళలు పరీక్ష రాయగా 5,009 మంది అర్హత సాధించారు. మహిళల ఉత్తీర్ణత శాతం అన్ని విభాగాల్లోనూ మెరుగ్గా ఉండటం విశేషం.

## షాబాద్ సామూహిక హత్యల ప్రధాన నిందితుడు రాజ్ కుమార్ మృతి

తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన రంగారెడ్డి జిల్లా షాబాద్ ఆరు హత్యల కేసులో ప్రధాన నిందితుడు బి. రాజ్ కుమార్ (35) సోమవారం శవమై తేలిన సంగతి తెలిసిందే. కొత్తూరు మండలం, పెంజర్ల గ్రామ శివార్లలోని ఓ వెంచర్ వద్ద అతని మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. మృతదేహం వద్ద విషం బాటిల్ లభ్యం కావడంతో, అతను ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనతో ఈ కేసు విషాదాంతంగా ముగిసింది.ఈ కేసు దర్యాప్తులో పోలీసులకు అత్యంత కీలకమైన ఆధారం లభించింది. రాజ్ కుమార్ మృతదేహం వద్ద స్వాధీనం చేసుకున్న అతని మొబైల్ ఫోన్‌లో ఒక సెల్ఫీ వీడియోను గుర్తించారు. హత్యలకు పాల్పడటానికి ఒకరోజు ముందు, అంటే జులై 10వ తేదీ సాయంత్రం 4:55 గంటలకు ఈ వీడియోను రికార్డ్ చేసినట్లు తేలింది. తాను నమ్మిన వాళ్లే తనను మోసం చేశారని, ముఖ్యంగా పోక్సో కేసుకు కారణమైన అమ్మాయి కుటుంబం తనను ఆర్థికంగా నిండా ముంచిందని వీడియోలో రాజ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు. వారు తనను ఆర్థికంగా వాడుకున్నారని ఆరోపించాడు. తన సంపాదనలో సగం వారికే ఇచ్చానని, వారి వల్ల అప్పుల పాలై ఆస్తులు కోల్పోయానని, తన పిల్లల భవిష్యత్తు నాశనమైందని వాపోయాడు. తనపై తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపారని, ఈ ద్రోహానికి ప్రతీకారంగానే ఈ హత్యలకు పాల్పడుతున్నానని పేర్కొన్నాడు.పోక్సో కేసులో ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చిన రాజ్ కుమార్, జులై 10న అర్ధరాత్రి దారుణానికి ఒడిగట్టిన విషయం తెలిసిందే. తనపై పోక్సో కేసు పెట్టిన 17 ఏళ్ల బాలిక, ఆమె తల్లి, నాయనమ్మతో పాటు తన సొంత భార్య, ఇద్దరు కుమారులను కూడా కత్తితో పొడిచి కిరాతకంగా హత్య చేశాడు. షాబాద్ మండలంలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.ఈ ఘటన తర్వాత పరారీలో ఉన్న రాజ్ కుమార్ కోసం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఆధ్వర్యంలో పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పోలీసులు భారీ గాలింపు చర్యలు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్, జీపీఎస్ సిగ్నళ్ల ఆధారంగా అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. మరోవైపు, ఈ కేసులో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలపై ఓ సబ్-ఇన్‌స్పెక్టర్‌తో పాటు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను కూడా ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.ప్రస్తుతం రాజ్ కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్ మౌనం వీడాలి

గాంధీ భవన్‌లో ప్రత్యేక ప్రదర్శన ద్వారా ఆయన ప్రజల ముందుంచారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా కాళేశ్వరం ప్రాజెక్టుపై వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కేసీఆర్‌పై ఉందని స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అక్రమాలను, తప్పుడు అంచనాలను ఫోటోల రూపంలో సాక్ష్యాధారాలతో సహా ఈ ప్రదర్శనలో వివరించినట్లు ఆయన తెలిపారు. కేవలం తన స్వప్రయోజనాల కోసం, కమిషన్ల కక్కుర్తితో కాళేశ్వరాన్ని నిర్మించి, ఇప్పుడు ప్రాజెక్టు వైఫల్యాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేసీఆర్ మౌనం వహించడం వెనుక ఉన్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజాధనాన్ని లూటీ చేసిన కేసీఆర్ తక్షణమే స్పందించి, ప్రాజెక్టు వైఫల్యాలపై ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు.

## వర్షాల కోసం దరిద్ర దేవతను ఊరి నుంచి సాగనంపిన జనం..

పాత చీపుర్లు, పనికిరాని వస్తువులను ఊరేగింపుగా గ్రామ శివారు వరకు తీసుకెళ్లి సంప్రదాయ ఆచారాలను పాటించారు. మంచి వర్షాలు కురిసి రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని సామూహికంగా ప్రార్థనలు చేశారు. గ్రామ యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతోరుద్రంగి, జులై 13: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించే 'జెట్టక్క' ఉత్సవం ఘనంగా జరిగింది. తరతరాలుగా వస్తున్న ఈ ఆచారాన్ని గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలో ఉన్న దరిద్రం, అశుభాలు తొలగిపోయి లక్ష్మీదేవి అనుగ్రహం కలగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి గ్రామ ప్రజలు ఇళ్లలోని పాత చీపుర్లు, పనికిరాని పాత వస్తువులను సేకరించి, డప్పు చప్పుళ్లు, హారతులు, సంప్రదాయ నృత్యాల నడుమ ఊరేగింపుగా గ్రామ శివారు వరకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం ద్వారా దరిద్ర దేవత గ్రామాన్ని విడిచి వెళ్లి, ఐశ్వర్యం, సిరిసంపదలు గ్రామంలో నెలకొంటాయని స్థానికుల విశ్వాసంఈ సందర్భంగా వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, రైతులకు మంచి పంటలు పండాలని, గ్రామంలో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు సామూహికంగా ప్రార్థనలు చేశారు. గ్రామ యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఉత్సవంలో పాల్గొని సంప్రదాయాన్ని కాపాడేలా ఉత్సాహంగా నిర్వహించారు.ఆధునిక కాలంలోనూ పూర్వీకుల నుంచి వస్తున్న ఈ ఆచారాన్ని కొనసాగించడం ఆనందంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. జెట్టక్క ఉత్సవం సందర్భంగా రుద్రంగిలో పండుగ వాతావరణం నెలకొని, గ్రామమంతా భక్తి, సంప్రదాయం, ఐక్యతను ప్రతిబింబించేలా సందడి కనిపించింది.

# సీనియర్ న్యాయవాది కె. విద్యాసాగర్‌కు ఘన నివాళి

-సంతాప సభలో పాల్గొన్న జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్

-బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పణ

భద్రాచలం, జూలై 13 (తెలంగాణ పత్రిక):

భద్రాచలం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కె. విద్యాసాగర్ మృతికి భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సంతాప సభలో న్యాయవాదులు, న్యాయాధికారులు ఘనంగా నివాళులర్పించారు. జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ పాల్గొని దివంగత విద్యాసాగర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఆయన పవిత్ర స్మృతిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ, కె. విద్యాసాగర్ న్యాయవాద వృత్తిలో నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావానికి ప్రతీకగా నిలిచారని



కొనియాడారు. భద్రాచలం బార్ అసోసియేషన్ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన మరణం భద్రాచలం బార్ అసోసియేషన్‌కే కాకుండా యావత్ న్యాయవాద సమాజానికి తీరని లోటని అభిప్రాయపడ్డారు. దివంగత విద్యాసాగర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ బార్ అసోసియేషన్ సభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, ఉపాధ్యక్షుడు సున్నం రమేష్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, సంయుక్త కార్యదర్శి తాత లలిత, కోశాధికారి దన్నన రాము, లేడీ ప్రతినిధి తరుణి, సీనియర్ న్యాయవాదులు ఎం.వి. రామారావు, కోట దేవదానం, ఆర్. కృష్ణకుమారి, పలివేల నరసింహారావు, నండూరి శ్రీనివాసరావు, కె. శ్రీమన్నారాయణ, రావి రామ్మోహన్, షేక్ అక్తర్, టి. చైతన్యతో పాటు పలువురు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమ హక్కులు అమలు చేయాలి

-తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ధర్నాకు కురిమెల్ల శంకర్ సంఘీభావం

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 13:

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదురుగా సోమవారం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు కోసం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాకు సంఘీభావంగా జర్నలిస్ట్ మీడియా యూనియన్ నాయకులు కురిమెల్ల శంకర్ హాజరై మద్దతు ప్రకటించి ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో జర్నలిజం అత్యంత కీలకమైన వ్యవస్థ అని, ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రజలకు ప్రభుత్వ విధానాలను తెలియజేసే వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని అన్నారు.



అందుకే జర్నలిజాన్ని ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా అభివర్ణిస్తారని పేర్కొన్నారు. అలాంటి జర్నలిస్టులను ప్రభుత్వాలు తగిన విధంగా గుర్తించకపోవడం విచారకరమని ఆయన అన్నారు. జర్నలిస్టు గుర్తింపు కార్డుల మంజూరులో అనవసరమైన కఠిన నిబంధనలు విధిస్తూ పాత్రికేయులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఇళ్ల స్థలాలు, గృహ రుణాలు, బస్సు పాసులు, రైల్వే పాసులు, ఆరోగ్య కార్డులు తదితర సంక్షేమ సౌకర్యాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జర్నలిస్టు సంఘాలు విభేదాలకు తావులేకుండా ఒకే వేదికపై జేఏసీగా ఏర్పడి జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉమ్మడి ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని కురిమెల్ల శంకర్ పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు, వివిధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, పాత్రికేయులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# విద్యుత్ ఘాతంతో గేదె మృతి

-బాధిత రైతుకు భరోసానిచ్చిన విద్యుత్ శాఖ అధికారులు

మంగపేట, జులై 13 (తెలంగాణ పత్రిక):

మంగపేట మండలంలోని చెరుపల్లి గ్రామంలో సోమవారం ఉదయం త్రీఫేస్ కరెంటు సరఫరా అవుతున్న సమయంలో, ప్రమాదవశాత్తు రైతు బరపటి నరసింహారావుకు చెందిన గేదె విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. ఈ ఘటనపై విద్యుత్ శాఖ అధికారులు అత్యంత వేగంగా, సానుకూలంగా స్పందించి బాధిత రైతుకు అండగా నిలిచారు.

**అధికారుల వేగవంతమైన చర్యలు:**

ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ ఏఈ, సిబ్బందితో కలిసి యుద్ధప్రాతిపదికన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని స్వయంగా పరిశీలించి, రైతు నరసింహారావుకు జరిగిన నష్టాన్ని గుర్తించారు. అధికారులు వెంటనే స్పందించి ఘటనా స్థలానికి రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.





**-రైతుకు అండగా విద్యుత్ శాఖ:**

బాధిత రైతు నరసింహారావు ఆవేదనను అర్థం చేసుకున్న ఏఈ, ఆయనకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. "రైతుకు జరిగిన నష్టం పట్ల మేము బాధ్యతగా ఉన్నాము. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం త్వరగా అందేలా మా శాఖ తరపున పూర్తి కృషి చేస్తాము" అని ఆయన రైతుకు హామీ ఇచ్చారు. ఏఈ యొక్క ఈ సానుకూల వైఖరి పట్ల రైతు నరసింహారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

**-ప్రశంసనీయమైన బాధ్యత:**

సమస్య తెలియగానే ఆలస్యం చేయకుండా క్షేత్రస్థాయికి వచ్చి, రైతుకు ధైర్యం చెప్పిన విద్యుత్ శాఖ అధికారుల పనితీరును స్థానికులు అభినందిస్తున్నారు. అధికారులు చూపిన ఈ చొరవ వల్ల రైతుకు ఆర్థికంగా భరోసా లభించిందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి మరమ్మతులు ఎప్పటికప్పుడు చేపట్టి, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని ఏ ఈ వెల్లడించారు.

# ఇందిర అనాద వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల - ప్రతినిధి, జూలై 13, తెలంగాణ పత్రిక,

మునగాల మండల పరిధిలోని ముకుందాపురంలో ఉన్న ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో నరసింహపురం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ రమాదేవి దంపతుల కుమారుడు పార్థీవ్ చౌదరి పుట్టిన రోజు సందర్భంగాఆశ్రమంలో ఉన్న అనాథలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ గత కొంతకాలంగా తమ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా, తమ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఈ ఆశ్రమంలో క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని. అలాగే ఇలాంటి అనాథ వృద్ధాశ్రమాలు ఆధ్యాత్మిక దేవాలయాలుగా పరిగణిస్తామని అలాగేఇలా తమ కుమారుడు పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో నిరాధారణకు గురై ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో మానసిక సంతృప్తినిస్తుందని ఇలాగే ప్రతి ఒక్కరు తమ గృహాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఇలాంటి ఆశ్రమాలకు చేయూతనివ్వాలని



గడచిన 25 సంవత్సరాలుగా ఆశ్రమం నిర్వహిస్తున్న వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగిరెడ్డి విజయమ్మ సేవలు అభినందనీయమని సమాజంలో వృద్ధాశ్రమాలు వేరు ఇలా నిరాధారణకు గురై ఎలాంటి గుర్తింపు లేని వారు మానసిక వికలాంగులకు సంబంధించిన ఇలాంటి అనాథ వృద్ధాశ్రమాలను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి సరైన వసతులను సౌకర్యాలు కల్పించేసి వారికి అండగా నిలవాలని అలాగే సుదీర్ఘ సేవలందిస్తున్న నాగిరెడ్డి విజయమ్మ లాంటి వారి సేవలను గుర్తించి ప్రభుత్వం ప్రోత్సాహకాలను అవార్డులను ఇచ్చి ప్రోత్సహించాలని. తద్వారా మిగిలిన వారు కూడా సమాజ సేవలో ముందుంటారని అలాగే దాతృత్వం గల దాతలు ఇలాంటి నికార్సైన ఆశ్రమాలకు అండగా నిలవాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో అన్నదాతలు సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ రమాదేవి దంపతులు వార్డ్ సభ్యులు షేక్ అజీజ్ మియా చెర్వుపల్లి శ్రీనివాస్, బుద్ధి, నరేష్, మల్లె బోయిన రామక్రిష్ణ, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డివిజమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## రేగా కాంతారావు అక్రమ నిర్బంధం ప్రజాస్వామ్యానికి విరుద్ధం: భూపతి శ్రీనివాసరావు

మణుగూరు, జూలై 13 (తెలంగాణ పత్రిక)



సీతారామ ప్రాజెక్టు సాగునీటి సమస్యలపై తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేయాలని పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపునిచ్చిన నేపథ్యంలో, మణుగూరులోని ఆయన నివాసం వద్ద పోలీసులు ముందస్తుగా నిర్బంధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీఆర్ఎస్ బీసీ సెల్ జిల్లా నాయకుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు వినతిపత్రం సమర్పించడం ప్రతి రాజకీయ పార్టీకి, ప్రజాప్రతినిధికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఆయన పేర్కొన్నారు. శాంతియుతంగా చేపట్టే కార్యక్రమాలను అడ్డుకోవడం, నాయకులను ముందస్తుగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని విమర్శించారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను నిరాశపరిచిందని భూపతి ఆరోపించారు. ప్రజల సమస్యలను ప్రస్తావించే గొంతులను అణిచివేసే ప్రయత్నాలు మానుకోవాలని, అక్రమ నిర్బంధాలను వెంటనే నిలిపివేసి ప్రజాస్వామ్య పద్ధతులను గౌరవించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలు కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున మరింత బలంగా పోరాటం చేస్తుందని భూపతి శ్రీనివాసరావు హెచ్చరించారు.

# డంపింగ్ యార్డ్ సమస్య.. మాపై ఎందుకీ వివక్ష

-ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన అర్బన్ కాలనీవాసులు.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 13

జగిత్యాల అర్బన్ డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు ఈరోజు ప్రజావాణిలో కలెక్టర్ కి డంపింగ్ యార్డ్ సమస్యపై వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ సమస్య గురించి అధికారులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన ఎన్నిసార్లు మా సమస్య గురించి మొరపెట్టుకున్న పట్టించుకోనే వారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ నుండి వెలువడే పొగ వల్ల కాలనీవాసులకు ఆరోగ్య సమస్యలు నిత్య కృత్యం అయ్యాయని, ఇకనైనా తమపై కనికరం చూపి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేలా చొరవ తీసుకోవాలని కలెక్టర్కు అర్బన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బొల్లారపు స్వామి ఆధ్వర్యంలో విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారపు స్వామి,కంటే విజయ,ఉమేష్, చందన,శ్రీనివాస్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబజార్ వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం చర్యలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 13



జగిత్యాల రైతు బజార్ ముందు, రహదారిపై రైతులు కూరగాయలు విక్రయించడం వల్ల గత కొంతకాలంగా తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడంతో పాటు, సమీపంలోని ఆసుపత్రులకు వెళ్లే రోగులు, అంబులెన్స్‌లు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. వార్డు కౌన్సిలర్ శ్రీమతి అరవ లక్ష్మి,మున్సిపల్ సిబ్బందితో కలిసి రైతు బజార్ ముందు రహదారిపై కూర్చొని వ్యాపారం చేస్తున్న రైతులను రైతు బజార్ లోపలికి వెళ్లి విక్రయాలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించి చర్యలు చేపట్టారు. దీంతో రహదారిపై ట్రాఫిక్ రద్దీ తగ్గి, వాహనాల రాకపోకలు సజావుగా సాగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొని ట్రాఫిక్ పోలీసులకు సహకరించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలు కాపాడడంతో పాటు ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడటం అందరి బాధ్యత. రైతు బజార్‌లో రైతులకు సక్రమంగా స్థలాలు కల్పించి,రహదారులపై వ్యాపారాలు జరగకుండా సంబంధిత శాఖలు నిరంతరం చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశంని వార్డు ప్రజలు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్యలు కొనసాగించాలని కోరారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ



ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 14 తెలంగాణ పత్రిక

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వైరా మున్సిపాలిటీ 1వ వార్డ్ లో గల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. మొదట1వ వార్డ్ కౌన్సిలర్ మోరు శ్రీకాంత్ స్వయంగా విద్యార్థికి నివారణ మాత్రలుపంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లల్లో నులిపురుగుల సమస్య ఉంటుందని, ఎప్పటికప్పుడు ప్రభుత్వం అందించే మాత్రల ద్వారా నివారించుకోవాలని తెలియజేశారు. ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ సూచనలు పాటిస్తూ పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం గురించి నిరంతరం ఆలోచిస్తూ, రోగనిరోధాలకు ఉచితం మందులను పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్, ఏఎన్ఎం నర్సులు సుగుణ, కుమారి, ఆయాలు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందుల పంపిణీ



మునగాల - ప్రతినిధి , తెలంగాణ పత్రిక, జూలై 13

జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మునగాల కస్తూర్బా గాంధీ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు మునగాల ప్రాథమిక వైద్యాధికారి మలిశెట్టి సుశాంత్ అల్బెనుడో జొల్ మాత్రలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి మందులు అత్యంత ఆవశ్యకమైనవని, ఈ మాత్రలను వేసుకున్నట్లయితే పిల్లల్లో జీర్ణ వ్యవస్థలో ఉండే నులిపురుగులను క్రమంగా తీసివేసి ఆరోగ్యమైన జీర్ణవ్యవస్థను ఉంచి మంచి ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సరిత, కాలేజీ ప్రిన్సిపల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సిసి క్యాడెట్ల ఎంపిక



పాపన్నపేట, జూలై 13:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో సోమవారం ఎన్సిసి మొదటి సంవత్సరం క్యాడేట్ల ఎంపిక కార్యక్రమం ఎన్సిసి అధికారి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్మీ అధికారి సర్వన్ సింగ్ హాజరై విద్యార్థులకు వివిధ రకాల ఈవెంట్స్ నిర్వహించి 53 మంది క్యాడెట్లను ఎంపిక చేశారు. ఈ ఎంపిక కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మహేశ్వర్, మాజీ ఎన్సిసి అధికారి ప్రవీణ్ కుమార్,భట్టు నాగరాజు తోపాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 13



సింగరేణి భరోసా యాత్రలో పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని సోమవారం ఇల్లందు క్రాస్ రోడ్‌లోని సింగరేణి గెస్ట్ హౌస్‌లో జిల్లా కలెక్టర్ అంకిత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డికి మొక్కను అందజేసి జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాలపై స్వల్పంగా చర్చించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ జన్మదిన వేడుకలు







-కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 13

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ జన్మదిన వేడుకలు గాంధీ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి, నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు బ్రెడ్‌లు, పండ్లను పంపిణీ చేసి మానవతా సేవను చాటారు ఈసందర్భంగా మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్ మాట్లాడుతూ, గంభీరావుపేట మండల పరిసర గ్రామాల అభివృద్ధికై అజ్మతుల్లా హుస్సేన్ నిరంతరం పర్యవేక్షిస్తు పలు అభివృద్ధి కార్యక్రమాలు చెపెట్టారు ఇంకా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలకు రానున్న రోజుల్లో శ్రీకారం చుట్టబోతున్నారని మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలను అభివృద్ధి దశగా నిరంతరం పనిచేస్తున్నారని కొనియాడారు, ప్రజాసేవను లక్ష్యంగా చేసుకుని నిరంతరం సేవలందిస్తున్న హజ్మతుల్లా హుస్సేన్ కి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల పక్షాన మండల ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించి మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని తిరుపతి గౌడ్ ఆకాంక్షించారు. సమాజ సేవే చేయడమే నిజమైన పుట్టినరోజు వేడుకల ఉద్దేశమని అన్నారు, అందుకే వృద్ధాశ్రమం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేసినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ సాహెబ్ జిల్లా నాయకులు, మోహిజ్,మాజీ ఎంపీటీసీ వర్ష రాములు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ లక్కం నాంపల్లి,పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్ బంగ్లా రాజుగౌడ్, యెల్ల బాలకృష్ణ, సాజత్, జుబేర్, దమ్మ శ్రీనివాస్ రెడ్డి, అక్బర్, లక్ష్మి నారాయణ గౌడ్, అక్క పెల్లి బాలయ్య, కిషన్ గౌడ్, మహారాష్ట్ర దేవన్న, బాలా గౌడ్ యూత్ నాయకులు లక్కం బాబు, నిశాంత్, దేశెట్టి రాజశేఖర్, టేకుమల్ల ప్రవీణ్, ఇర్ఫాన్, తాజుద్దీన్,శనిగరపు నరేష్, యండి హబీబ్, యాదుల్లా, జోగు సురేష్ , కూడెల్లి ప్రవీణ్, శేఖర్, శ్యామ్ నరేష్ వర్మ అంబటి ఎల్లయ్య దుబాసి నర్సింలు అల్లెపు రమేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఆర్ నాగయ్య అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్, జిపి కార్యదర్శుల సంఘం అధ్యక్షులకు ఘన సన్మానం

-కోటగిరి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుల ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 13.



కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఇటీవల నియమితుడైన పుల్కంటి కృష్ణ కుమార్ ను, కోటగిరి మండల గ్రామ పంచాయతీ కార్యదర్శిల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఎత్తొండ జిపి సెక్రెటరీ ఉదయ్ భాస్కర్ లను కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోటగిరి సర్పంచ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బర్ల మధుకర్, జిపి సెక్రెటరీ సందీప్ లు మాట్లాడుతూ... ఉమ్మడి కోటగిరి పతంగల్ మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఎన్నికైన కృష్ణకుమార్ కు, కోటగిరి మండల జిపి సెక్రెటరీల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఉదయభాస్కర్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి సమాజంలో పత్రికా రంగం లో పనిచేయడం అంటే కత్తి మీద సాములా ఉందని అలాంటి రంగంలో జర్నలిస్టుల ఉనికిని చాటుతూ జర్నలిస్టులకు గుర్తింపు తెచ్చేందుకు పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టు సేవలను సమాజం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి కోటగిరి పోతంగల్ మండలాల్లో ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తూ ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేవని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన కృష్ణ ను సన్మానించడం గర్వంగా భావిస్తున్నామని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలపై నూతన అధ్యక్షుడు పోరాడాలని ఆకాంక్షించారు. అలాగే జిపి కార్యదర్శుల సమస్యలపై పోరాడేందుకు ఏర్పాటు చేసుకున్న మండల కార్యదర్శుల సంగం అధ్యక్షుడిగా ఎన్నికైన ఉదయభాస్కర్ అధ్యక్షుడిగా మరిన్ని సేవలందించి కార్యదర్శులకు అండగా నిలవాలని కోరారు. వీరిద్దరూ తమ పదవీకాలంలో కొత్త ఉత్సాహంతో మంచిగా పని చేసి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో... ఉపసర్పంచ్ అలీనా తఫిన్, వార్డు మెంబర్లు మిర్ల సతీష్, పత్తి అబ్బయ్య, కన్నం శ్రీనివాస్, గగన్, అఫ్రోజ్, శైబాజ్ ఖాన్, సంధ్యారాణి,సాజిదా బేగం, లక్ష్మి, జిపి సిబ్బంది చిత్తరి సాయిలు,గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ఆలస్యం చేయొద్దు..!

## వెల్దుర్తిలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ 45% పూర్తి

-జూలై 24తో ముగియనున్న గడువు అర్హులైన ప్రతి ఓటరు దరఖాస్తు సమర్పించాలి

-బీఎల్ఓల సేవలను వినియోగించుకోవాలని తహసీల్దార్ విజయలక్ష్మి పిలుపు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 13 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని తహసీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. ఇప్పటివరకు ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియలో సుమారు 45 శాతం పని పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ఈ నెల 24వ తేదీ వరకు ఓటరు నమోదు, పేర్ల చేర్పు, వివరాల సవరణ, చిరునామా మార్పు, తొలగింపులు తదితర దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నిర్ణీత గడువులోగా సంబంధిత ఫారాలను తప్పనిసరిగా సమర్పించాలని ఆమె కోరారు.ఫారాలు నింపడంలో ఎలాంటి సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైనా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సంబంధిత బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓలు) సంప్రదిస్తే అవసరమైన సహాయం అందిస్తారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తహసీల్దార్ విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేసేందుకు రెవెన్యూ శాఖతో పాటు బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పని చేస్తున్నారని, చివరి తేదీ వరకు ప్రజలు ఆలస్యం చేయకుండా తమ దరఖాస్తులను సమర్పించి ఓటరు జాబితాలో తమ పేరు నమోదును నిర్ధారించుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్ పాల్గొన్నారు

## విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందుల పంపిణీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 13




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ విజయ లక్ష్మి అధ్యక్షతన కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పాక ధర్మపురి జంతు శాస్త్ర విభాగము అధిపతి కె.వి బిక్షమయ్య లింగన్నపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం డాక్టర్ అభినయ్ సంయుక్త ఆధ్వర్యంలో గంభీరావుపేట గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ నరసగౌడ్ , సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. 19 సంవత్సరాల వయసుగల విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు అందజేశారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి మందులు అత్యంత ఆవశ్యకమైనవని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. 199 మంది విద్యార్థులకు నులి పురుగుల( ఆల్బెండజోల్) మాత్రలు అందజేశారు. ఈ మాత్రలను వేసుకున్నట్లయితే జీర్ణ వ్యవస్థలో ఉండే నులిపురుగులను క్రమంగా తీసివేసి ఆరోగ్యమైన జీర్ణవ్యవస్థను ఉంచి మంచి ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం.ప్రభాకర్ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు టీఎస్ కేసి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ డాక్టర్ ఆదివిష్ణు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సీతామహాలక్ష్మి, ప్రమీల, కొప్పు విజయ అధ్యాపకులు మనోహర్, శ్రీనివాస్, సుచరణ్,కృష్ణ ప్రసాద్ శంకర్,మహేష్ శైలజ,దీపిక, తదితర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి 'గులాబీ' కోటలో గందరగోళం!

-ఎమ్మెల్యే చేరిక' రాజకీయం.. కాంగ్రెస్‌లో అంతర్గత రగడ
-నాయకత్వం లేని నావలా బీఆర్ఎస్.. దిక్కుతోచని గులాబీ శ్రేణులు
-తెర వెనుక వ్యాపార' రాజకీయం?.. కేడర్‌లో పెరుగుతున్న అసంతృప్తి
-సీనియర్ల గురి కార్పొరేటర్ పీఠమా?.. ఎమ్మెల్యే సీటా?
-ద్వితీయ శ్రేణి నేతల రాజకీయ భవితవ్యంపై వీడని అయోమయం

,శేరిలింగంపల్లి, నియోజకవర్గం, జులై 13 (తెలంగాణ పత్రిక)

ఒకప్పుడు 'గులాబీ' పార్టీకి కంచుకోటగా కనిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఇప్పుడు రాజకీయ అయోమయం రాజ్యమేలుతోంది. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్‌కు నాయకత్వ సంక్షోభం వెంటాడుతుంటే.. అధికార కాంగ్రెస్‌లో 'కొత్త--పాత' నేతల మధ్య కనిపించని రాజకీయ యుద్ధం సాగుతోందన్న చర్చ జోరందుకుంది. ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ రాజకీయ అడుగులు ఇరు పార్టీల శ్రేణులను గందరగోళంలోకి నెడుతున్నాయనే అభిప్రాయం స్థానిక రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఎవరు ఏ పార్టీలో ఉన్నారు?.. ఎవరు ఎవరికి నాయకులు?.. రాబోయే ఎన్నికల్లో టికెట్ ఎవరికి?.. పార్టీ జెండా మోసిన కార్యకర్తల భవిష్యత్తు ఏమిటి?.. ఇప్పుడు శేరిలింగంపల్లి రాజకీయాల్లో ఇవే ప్రశ్నలు చక్కర్లు కొడుతున్నాయి.



**నేను మారలేదు'.. మరి కాంగ్రెస్ కండువాల సంగతేంటి?**

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా 'కారు' గుర్తుపై విజయం సాధించిన ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ రాజకీయ వైఖరి ఇప్పటికీ చర్చకు కేంద్రబిందువుగానే ఉంది. తాను సాంకేతికంగా పార్టీ మారలేదని, నియోజకవర్గ అభివృద్ధి.. ఓటర్ల ప్రయోజనాల కోసమే అధికార పార్టీతో కలిసి పనిచేస్తున్నాననే వాదన ఆయన వర్గం నుంచి వినిపిస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న రాజకీయ చిత్రం మాత్రం మరోలా ఉందని ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ కండువాలతో అధికార పార్టీ కార్యక్రమాల్లో కనిపించడం.. ఎమ్మెల్యే అనుచర వర్గం కాంగ్రెస్ నేతలతో కలిసి అడుగులు వేయడం స్థానికంగా అనేక ప్రశ్నలకు తావిస్తోంది. 'పార్టీ మారలేదు' అనే మాట ఒకవైపు.. కాంగ్రెస్ కండువాల నీడలో రాజకీయ ప్రయాణం మరోవైపు.. అసలు శేరిలింగంపల్లిలో నడుస్తున్నది ఏ పార్టీ రాజకీయం? అనే ప్రశ్న సామాన్య కార్యకర్తల నుంచే వినిపిస్తోంది.

**కాంగ్రెస్‌లో రగులుతున్న 'పాత కొత్త' పంచాయితీ!**

ఎమ్మెల్యే వర్గం కాంగ్రెస్‌కు దగ్గరవుతున్న తీరు స్థానిక హస్తం పార్టీ నేతలకు మింగుడుపడటం లేదనే ప్రచారం ఉంది. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జెండాలు మోసిన వారు ఒకరు.. కేసులు, రాజకీయ ఒత్తిళ్లు ఎదుర్కొన్న వారు మరొకరు.. ఇప్పుడు అధికార ఫలాలు అందుకుంటున్నది ఇంకొకరా? అంటూ కొందరు కాంగ్రెస్ శ్రేణులు అంతర్గతంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

ఏళ్ల తరబడి పార్టీని నమ్ముకుని పనిచేసిన తమ రాజకీయ అవకాశాలకు వలస నేతల తో గండిపడుతోందన్న ఆవేదన స్థానిక నేతల్లో కనిపిస్తోంది. అయితే హైదరాబాద్ నగర రాజకీయాలపై పట్టు బిగించాలన్న వ్యూహంతో కాంగ్రెస్ అధిష్టానం ఆచితూచి అడుగులు వేస్తోందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

కానీ ఈ 'పట్టు--విడుపుల' రాజకీయం ఎంతకాలం సాగుతుంది? స్థానిక నేతల అసంతృప్తి ఏ దశలో బయటపడుతుంది? అన్నది ఇప్పుడు కాంగ్రెస్‌కు ఎదురవుతున్న అసలు సవాల్.

**నాయకుడు లేడు..దిశ లేదు..గులాబీ కేడర్‌కు భరోసా ఏది?**

మరోవైపు బీఆర్ఎస్ పరిస్థితి మరింత విచిత్రంగా తయారైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన పార్టీకి.. శేరిలింగంపల్లి వంటి కీలక నియోజకవర్గంలో కేడర్‌ను ఒక్కతాటిపై నడిపించే బలమైన స్థానిక నాయకత్వం కనిపించకపోవడం పార్టీ శ్రేణులను కలవరపెడుతోంది.

ఎమ్మెల్యే పార్టీకి దూరమైన తర్వాత ఏర్పడిన రాజకీయ ఖాళీని భర్తీ చేయడంలో అధిష్టానం విఫలమైందనే అసంతృప్తి కేడర్‌లో ఉంది. డివిజన్ల వారీగా కార్యకర్తలు ఉన్నారు.. మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.. ఉద్యమ కాలం నుంచి పార్టీ జెండా మోసిన నాయకులు ఉన్నారు. కానీ అందరినీ సమన్వయం చేసి ముందుకు నడిపించే 'కెప్టెన్' ఎవరో మాత్రం తేలడం లేదు. నాయకత్వం లేని నావలా గులాబీ పార్టీ ప్రయాణం సాగుతోందన్న వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

**తెరపైకి వ్యాపారవేత్త'.. తెర వెనుక ఎవరి చక్రం?**

ఇదే సమయంలో ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడిగా ప్రచారంలో ఉన్న ఓ ప్రముఖ వ్యాపారవేత్తను నియోజకవర్గ స్థాయి కీలక బాధ్యతల్లోకి తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు బీఆర్ఎస్ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేసిన వారిని పక్కనపెట్టి.. ఆర్థిక, వ్యాపార నేపథ్యం ఉన్న వ్యక్తులకు పెద్దపీట వేస్తే ఉద్యమ కార్యకర్తల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. 'జెండా మోసింది మేము.. లాఠీ దెబ్బలు తిన్నది మేము.. ప్రజల్లో తిరిగింది మేము.. పదవులు మాత్రం తెర వెనుక పైరవీలు చేసేవారికా?' అన్న ఆవేదన కొందరు గులాబీ కార్యకర్తల్లో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ఈ ప్రచారంలో నిజమెంత?.. అధిష్టానం ఆలోచన ఏమిటి?.. అనేది పక్కనపెడితే, ఇలాంటి చర్చలకు పార్టీ నాయకత్వమే స్పష్టత ఇవ్వకపోవడం కేడర్‌లో అనుమానాలను మరింత పెంచుతోంది.

**సీనియర్ల 'రీ ఎంట్రీ'.. ఎవరి లెక్కలు వారివేనా?**

శేరిలింగంపల్లి బీఆర్ఎస్‌లో సీనియర్ నేతల కదలికలు సైతం ఆసక్తికరంగా మారాయి. గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమినిశెట్టి సాయిబాబా, మదినగూడకు చెందిన వాళ్ల హరీష్ రావు వంటి నేతలు పార్టీలో కొనసాగుతుండగా.. చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి రాజకీయ ప్రయాణం ప్రత్యేక చర్చకు దారితీస్తోంది. గతంలో ఎమ్మెల్యే గాంధీతో రాజకీయ విభేదాల నేపథ్యంలో బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరిన ఆమె.. అనంతర రాజకీయ పరిణామాల మధ్య తిరిగి గులాబీ గూటికి చేరారు. ప్రస్తుతం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా



పాల్గొంటూ తన రాజకీయ ఉనికిని బలంగా చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే సీనియర్ నేతల ఈ దూకుడు ద్వితీయ శ్రేణి నాయకుల్లో కొత్త భయాలకు కారణమవుతోందన్న చర్చ ఉంది.

**కార్పొరేటర్ టికెట్టా?.. ఎమ్మెల్యే సీటా?.. అసలు గురి ఎటు?**

రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సీనియర్ నేతలు కార్పొరేటర్ అభ్యర్థులుగా బరిలోకి దిగుతారా?.. లేక భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే ఎమ్మెల్యే టికెట్ కోసం రాజకీయ పావులు కదుపుతున్నారా?.. అన్న ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదు. ఇదే ఇప్పుడు ద్వితీయ శ్రేణి నేతలకు పెద్ద తలనొప్పిగా మారిందని సమాచారం. ఏళ్లుగా డివిజన్లలో పనిచేస్తూ కార్పొరేటర్ టికెట్‌పై ఆశలు పెట్టుకున్న నేతలకు సీనియర్ల 'రీ ఎంట్రీ' రాజకీయ గుబులు పుట్టిస్తోంది. 'మేం పనిచేయాలి.. జెండాలు మోయాలి.. జనాన్ని సమీకరించాలి.. ఎన్నికలు వచ్చేసరికి టికెట్ మాత్రం సీనియర్ పేరుతో మరొకరికి ఇవ్వాలా?' అన్న అసంతృప్తి లోలోపల రగులుతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది.

**కేడర్ ఉంది.. నాయకత్వమే కరువు!**

వాస్తవానికి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ఇప్పటికీ బలమైన కేడర్ ఉందనే అభిప్రాయం ఉంది. తెలంగాణ ఉద్యమం నుంచి పార్టీతో నడిచిన కార్యకర్తలు, డివిజన్ స్థాయి నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. కొన్ని ప్రాంతాల్లో పార్టీపై సానుభూతి కూడా కొనసాగుతోందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. కానీ కేడర్ ఎంత బలంగా ఉన్నా.. దానికి దిశానిర్దేశం చేసే నాయకత్వం లేకపోతే ఆ బలం క్రమంగా నీరుగారే ప్రమాదం తప్పదనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఒకవైపు ఎమ్మెల్యే రాజకీయ వైఖరిపై స్పష్టత లేదు. మరోవైపు నియోజకవర్గ నాయకత్వంపై అధిష్టానం నిర్ణయం లేదు. సీనియర్ల రాజకీయ లక్ష్యం ఏమిటో తెలియదు. ద్వితీయ శ్రేణి నాయకులకు తమ భవిష్యత్తుపై భరోసా లేదు. మొత్తానికి.. శేరిలింగంపల్లి 'గులాబీ' కోటలో ఇప్పుడు నాయకుడు ఎవరు?.. అభ్యర్థి ఎవరు?.. పార్టీని నడిపేది ఎవరు? అన్న ప్రశ్నలే మిగిలాయి. అధిష్టానం ఇప్పటికైనా మేల్కొని రాజకీయ చిక్కుముడిని విప్పుతుందా?.. లేక నాయకత్వ లోపంతో బలమైన కేడర్‌ను చేజార్చుకుంటుందా?.. శేరిలింగంపల్లి గులాబీ రాజకీయ భవిష్యత్తును తేల్చేది.. రాబోయే కొద్ది నెలలే!...

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 13



కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించారు. కొత్తగూడెం పరిధిలోని 66 పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలు ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహిస్తున్నారా, ఓటర్లు నింపిన ఫారాలను తిరిగి స్వీకరిస్తున్నారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫారాల పంపిణీ, స్వీకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. బీఎల్‌వోలు సేకరించిన ఫారాలను ఎప్పటికప్పుడు డిజిటలైజ్ చేయాలని, డిజిటలైజేషన్ ప్రక్రియను ఆపరేటర్లు అత్యంత అప్రమత్తంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు. డిజిటలైజేషన్‌లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఓటర్లకు ఫారాలు పూరించే విధానంపై అవగాహన కల్పిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ఇంటి వద్ద అందుబాటులో లేని ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు సేకరించి వారికి ఫారాలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బీఎల్‌వోలు తమకు కేటాయించిన పరిధిలో అందుబాటులో లేని ఓటర్ల వివరాలను సంబంధిత బీఎల్‌వో సూపర్వైజర్లకు వెంటనే తెలియజేసి, ఫారాల పంపిణీ ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పుల్లయ్య మాట్లాడుతూ, కొత్తగూడెం పరిధిలో 66 పోలింగ్ కేంద్రాలు ఉండగా, వాటి పర్యవేక్షణకు ఏడుగురు బీఎల్‌వో సూపర్వైజర్లు విధులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

## గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 13

జగిత్యాల జిల్లా ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించడం లక్ష్యంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా, ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీకి నేరుగా వివరించారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను జిల్లా ఎస్పీ తెలుసుకొని సంబంధిత పత్రాలను పరిశీలించి ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా పోలీసు శాఖ ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు కట్టుబడి ఉందని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందని ఎస్పీ తెలిపారు.

## ఎంపి అర్వింద్ అహంకారంతో మాట్లాడితే ఊర్కోనేది లేదు

-ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆగ్రహం



జగిత్యాల, జూలై 13 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తన క్యాంప్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న ఆదివారం రోజున నియోజకవర్గం పరిధిలోని చలిగల్ కేంద్రీయ విద్యాలయం శంకుస్థాపన అనంతరం నిజామాబాదు ఎంపి అర్వింద్ విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యేను సిఎం ను అహంకారంతో మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డికి చదువు తక్కువ ఏబీసీడీలు రావు అని పౌండేషన్ ఉండదు ప్రారంభోత్సవం మాత్రమే ఉంటదని అనడం హాస్యాస్పదంగా ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలలో గౌరవంగా ఉండే వ్యక్తి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాత్రమే అని చెప్పి విలేకరుల సమావేశం ఏర్పాటు చెసి ఎమ్మెల్యేను చులకనగా మాట్లాడడం విడ్డురంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల ప్రజలు పూర్తిగా గమనిస్తున్నారని 7 సంవత్సరాల్లో ఒకే ఒక్కటీ మంజూరు అయ్యింది కేవలం కేంద్రీయ విద్యాలయం మాత్రమే అని అన్నారు. దానికి గొప్పలు చెప్పుకోవడం విడ్డురంగా ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర స్థాయిలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గురించి తెలుసనీ నాకేం చిల్లర వ్యాపారాలు లేవు బంధువులకు ఉన్న వ్యాపారులను ఎత్తిపొడుస్తూ చులకనగా నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊర్కొనేది లేదని ఎమ్మెల్యే ఘాటుగా ఎంపిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ సమిండ్ల వాణి డీసీసీ ప్రెసిడెంట్ గాజంగి నందయ్య దుమాల రాజ్ కుమార్ గిరి నాగభూషణం బండ శంకర్ బాలే శంకర్ గట్టు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లయ్ అధికారులు హోటల్ పై దాడులు

కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 13.



గృహ అవసరాలకు సంబంధించిన సిలెండర్లను హోటల్ లలో వినియోగిస్తున్నారన్న సమాచారంతో సివిల్ సప్లై అధికారులు దాడులు నిర్వహించారు. మండల కేంద్రంలో సోమవారం సివిల్ సప్లై అధికారులు దాడులు నిర్వహించారు. పలు హోటల్స్ లలో దాడులు నిర్వహించి 9సిలిండర్లు స్వాధీనం చేసుకొని కొంతమంది హోటల్ నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని హోటల్ యజమానులకు అధికారులు హెచ్చరించారు. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లను హోటల్ లో వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలు చేపట్టిన వారు సివిల్ సప్లయ్ అధికారులు శ్రీనివాస్ వినోద్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ప్రజావాణి వినతులపై సమగ్ర విచారణ జరపాలి



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 13**

జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఈరోజు మొత్తం 87 ఫిర్యాదులు అందాయని, అధికారులు వాటిపై సమగ్ర విచారణ జరిపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సానుకూలంగా స్పందించాలని సూచించారు. అనంతరం జాతీయ జల మిషన్ "క్యాచ్ ద రైన్" కార్యక్రమంలో భాగంగా నీటిని ఆదా చేయడం, ప్రతి నీటి చుక్కను సేకరించడానికి సహకరిస్తామని జల ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, డీఆర్వో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచిత ప్రత్తి విత్తనాలు పంపిణీ



**మునగాల – ప్రతినిధి, జూలై 13, తెలంగాణ పత్రిక**

భారత దేశంలో ప్రత్తి పంట ఉత్పాదకత పెంపు 2026 – 2031 పథకంలో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో మునగాల మండలములో దగ్గరగా సాలు ప్రత్తి నాటే విధానంలో 75 ఎకరాలకు మంజూరి ఐనట్టు మండల వ్యవసాయ విస్తరణ అధికారి బుంగ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకానికి ఆసక్తిగా ఉన్న తాడ్వాయి, ంఎ పేట, మాధవరం రెవెన్యూ గ్రామాల నుండి దరఖాస్తు చేసుకున్న 75 మంది రైతులకు ఉచితంగా ఎకరానికి 4 ప్యాకెట్ల ప్రత్తి విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ పథకంలో భాగంగా 90 ఇ 30 షెఎ దూరంలో ప్రత్తి పంట విత్తనాలు నాటడానికి రైతులు ఆసక్తిగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. రాజు, ాజుూ లు నాగు, సునీత, రైతులు పాల్గొన్నారు.

## చిన్నశంకరంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జులై 13**

చిన్నశంకరంపేట మండల టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంధిగారి చంద్రం గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా వెంకన్న బాబు, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి యాదగిరి, ఉపాధ్యక్షులుగా రాచర్ల నరేందర్, అరుణ్ యాదవ్, గిరకల యాదగిరి, కార్యదర్శులుగా సందీప్ చారి ప్రభాకర్ చారి సలహాదారులుగా తాటికొండ సుధాకర్, మురళి కోశాధికారిగా నరేష్ గౌడ్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కమ్మరి దేవరాజుచారి సంతోష్ గౌడ్, కృష్ణ గౌడ్, ప్రవీణ్ కుమార్, కుమ్మరి నవీన్, భూమయ్య లక్ష్మణ్ రవీందరు లను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్ర గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

## కామరాం తండాలో నులిపురుగు మాత్రాల పంపిణీ

**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జులై 13**



చిన్న శంకరంపేట మండలం కామారం తండా పాఠశాల మరియు అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు నులి పురుగులను నివారించి, వారి ఆరోగ్యం మరియు పోషకాహారాన్ని మెరుగుపరచడానికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణి చేయడం జరిగింది. నులిపురుగుల వల్ల పిల్లలలో రక్తహీనత, తోపాటు శారీరక ఎదుగుదల ఆకలిమందగించడం వంటి సమస్యలు వస్తాయి అందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో లిసర్పంచ్ హలవత్ మోహన్ నాయకు పంచాయతీ కార్యదర్శి పద్మ ఆశ వర్కర్ శోభ, పాఠశాల ఉపాధ్యాయురాలు విజయ అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాలు



**గూడూరు మండల ప్రతినిధి:– జులై 13.**
**(తెలంగాణ పత్రిక):–**

మహబూబాబాద్ జిల్లా, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా, గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ లచే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల చంద్రుగూడెంలో ఘనంగా ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గూడూరు పరిధిలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు 6808 మంది పిల్లలకు గాను 5956మందికి ఆల్బెండజోల్ టాబ్లెట్ వేశారు. మిగిలిన పిల్లలకు జూలై 20 తారీకు (మ్యాప్ అఫ్ డే) సోమవారం రోజున వేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా లిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా జడ్పీహెచ్ఎస్ ఈగలవేణి ప్రధానోపాధ్యాయులు అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీగలలేని వైద్యాధికారి డాక్టర్ ఓర రాంబాబు లచే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని జెడ్పి పిహెచ్ఎస్ తీగలవేణిలో ప్రారంభించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని పాఠశాలలలో అంగన్వాడి కేంద్రాలలో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండే జోన్ మాత్రలు వేశారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీగల లేని పరిధిలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు 942 మంది పిల్లలకు గాను 98 మందికి ఆల్బెండజోల్ టాబ్లెట్ వేశారు మిగిలిన పిల్లలకు జులై 20 మ్యాప్ అఫ్ డే సోమవారం రోజున వేయడం జరుగుతుందని తెలిపారు. తధానంతరం గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్, తీగల వేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఓర రాంబాబులు మాట్లాడుతూ... ఈ ఆల్బెండజోల్ తీసుకోవడం వలన నులిపురుగులను నివారించడం జరుగుతుందని, అలాగే పిల్లలలో వచ్చే రక్తహీనత, పోషకారలోపాలను నివారించవచ్చని తెలియజేశారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్ వాష్ టెక్నిక్స్ గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్, తీగల వేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఓర రాంబాబు, సూపర్వైజర్ లు మేరీ, షాను బేగం, వాంకుడోత్ గణేష్, రామేల్ , అరుణమ్మ , హేమలత, ఏఎన్ఎం రజిత, శోభ, హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎల్ నినో ప్రభావం, ఆరుతడి పంటల సాగుపై వెంగంపేటలో అవగాహన సదస్సు

**గూడూరు మండల ప్రతినిధి:– జులై 13.**
**(తెలంగాణ పత్రిక):–**

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని వెంగంపేట గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన, గూడూరు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ, అలాగే పంటమార్పిడి పై అవగాహన సదస్సును నిర్వహించారు. తధానంతరం వ్యవసాయ విస్తరణాధికారి చందన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్రంలో నెలకొన్న ఎల్నినో ప్రభావం వలన, తీవ్రంగా వర్షపాత లోటు ఏర్పడిందని, దీన్ని దృష్ట్యా ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయాలని, పంటమార్పిడి దానివల్ల కలిగే లాభాలను రైతులకు తెలియజేసారు. గ్రామ సర్పంచ్ గుగులోతు జవహర్ మాట్లాడుతూ... వర్షాలు తక్కువగా ఉన్నందువల్ల ఎల్లప్పుడూ సాగుచేసే పంటలైన వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి, పసుపు లాంటి పంటలు సాగుచేస్తే నీటి కొరత వలన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, దానివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశమున్నందున ప్రభుత్వం సూచిస్తున్నట్లుగా పెసర, మినుము, బొబ్బర, కందులు, జొన్న, సజ్జరకాలకు చెందిన తక్కువ నీటిని వినియోగించుకునే పంటలు సాగుచేయాలని, దానివల్ల పంట మార్పిడి చేసినట్టు అవ్వడమే కాకుండా, అధిక దిగుబడి పొందవచ్చునని అన్నారు. గ్రామంలోని రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసినందుకు గూడూరు మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్, వ్యవసాయ విస్తరణాధికారిని చందనకు గ్రామప్రజల తరుపున,



లింగంపేట గ్రామ సర్పంచ్ గుగులోతు జవహర్ ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సదస్సులో ఉపసర్పంచ్ కట్ల భవాని విష్ణు, కార్యదర్శి గన్న ఉపేందర్, వార్డు సభ్యులు ఉపేంద్ర, రవి, రాఘవ రెడ్డి, సాయిలు, రమేష్, భద్రు, నర్సింహా, నాగయ్య, బిక్కు, కొమురయ్య, కిషన్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీపై గులాబీ దండు 'మెరుపు' దాడి!

**-శేరిలింగంపల్లి చౌరస్తాలో బీఆర్ఎస్ నేతల మెరుపు ధర్నా**
**-కాంగ్రెస్‌లో ఉన్నాడా..? బీఆర్ఎస్‌లో ఉన్నాడా..?' తేల్చాలంటూ నినాదాలు**
**-లిడప్పు చప్పుళ్లు.. కేక్ కటింగ్‌తో వినూత్న నిరసన**
**-ర్యాలీని అడ్డుకున్న పోలీసులు.. స్వల్ప ఉద్రిక్తతలి**




**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం జులై 13,(తెలంగాణ పత్రిక)**

శేరిలింగంపల్లి రాజకీయాల్లో మరోసారి వేడి రాజుకుంది. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ రాజకీయ వైఖరిని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ నేతలు శేరిలింగంపల్లి చౌరస్తాలో మెరుపు ధర్నాకు దిగారు. మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి, పొట్ట నరేందర్, విజయ్ కుమార్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై గాంధీకి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. 'గాంధీ ఏ పార్టీలో ఉన్నారు..? కాంగ్రెస్‌లోనా..? బీఆర్ఎస్‌లోనా..?' అంటూ గులాబీ నేతలు సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన గాంధీ కాంగ్రెస్ వైపు వెళ్లి రెండేళ్లు పూర్తవుతున్నాయంటూ డప్పు చప్పుళ్ల మధ్య వినూత్నంగా నిరసన తెలిపారు.

**బీఆర్ఎస్‌కు పట్టిన శని వదిలింది' అంటూ కేక్ కటింగ్!**

నిరసనలో బీఆర్ఎస్ నేతలు చేసిన కేక్ కటింగ్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 'గాంధీ నిజంగానే కాంగ్రెస్‌లో చేరి ఉంటే బీఆర్ఎస్‌కు పట్టిన శని వదిలినట్లే' అంటూ నేతలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యేపై రాజకీయంగా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ ఓట్లు, పార్టీ గుర్తుతో గెలిచి ఇప్పుడు కాంగ్రెస్ నేతలతో తిరుగుతున్న గాంధీ తన రాజకీయ చిరునామా ఏమిటో ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. 'కారు గుర్తుపై గెలిచారు.. కాంగ్రెస్‌తో కలిసి తిరుగుతున్నారు.. కానీ పార్టీ మారలేదంటున్నారు.. ఈ రాజకీయ నాటకం ఇంకెన్నాళ్లు?' అంటూ నిలదీశారు. గాంధీ రాజకీయ వైఖరిపై గులాబీ నేతల గర్జన ఎమ్మెల్యే గాంధీ వ్యవహారశైలితో శేరిలింగంపల్లి ప్రజల్లో రాజకీయ అయోమయం నెలకొందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీ నాయకులతో రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రజా తీర్పును అవమానించడమేనని మండిపడ్డారు.

**గాంధీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అయితే ధైర్యంగా ప్రకటించా**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే గులాబీ జెండా కింద నిలబడాలి. రెండు పడవలపై రాజకీయ ప్రయాణం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు' అంటూ హెచ్చరించారు.

**ర్యాలీకి పోలీసుల బ్రేక్.. ఉద్రిక్తత**

ధర్నా అనంతరం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ర్యాలీగా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు బీఆర్ఎస్ శ్రేణులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో శేరిలింగంపల్లి చౌరస్తాలో స్వల్ప ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

**గాంధీ ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలి..**

రాజకీయ ద్వంద్వ వైఖరి వీడాలి' అంటూ కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. శేరిలింగంపల్లిలో మళ్లీ రగిలిన 'పార్టీ మార్పు' రాజకీయం తాజా మెరుపు ధర్నాతో శేరిలింగంపల్లిలో ఎమ్మెల్యే గాంధీ రాజకీయ వైఖరిపై మరోసారి రాజకీయ రచ్చ మొదలైంది. ఇప్పటివరకు అంతర్గతంగా వినిపించిన అసంతృప్తి ఇప్పుడు చౌరస్తాకు చేరింది. డప్పులు, నినాదాలు, కేక్ కటింగ్‌తో బీఆర్ఎస్ నేతలు నేరుగా గాంధీని రాజకీయంగా లక్ష్యంగా చేసుకోవడం నియోజకవర్గ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది. గాంధీ కాంగ్రెస్‌లో ఉన్నారా..? బీఆర్ఎస్‌లో కొనసాగుతున్నారా..? అనే ప్రశ్నకు రాజకీయంగా స్పష్టత వచ్చే వరకు ఈ 'పార్టీ చిరునామా' పోరు మరింత ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి..

# తంగళ్లపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ





-అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 13, తెలంగాణ పత్రిక

ఏడాది నుంచి 19 ఏండ్లలోపు వయసు పిల్లలు, విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా తంగళ్లపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక పాఠశాలలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఒక విద్యార్థిని జిల్లా కలెక్టర్ డ్రాయింగ్ వేయగా, ఆ విద్యార్థినిని సన్మానించి.. అభినందించారు.అనంతరం స్కూల్ ఆవరణలోని అంగన్వాడీ కేంద్రంలో పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. కోడి గుడ్లు, పోషకాహారం ఇస్తున్నారా అని ఆరా తీశారు. పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యాలయంలోని ఆట వస్తువులు, బాలామృతం ప్యాకెట్లు పరిశీలించారు. ఆట వస్తువులు వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అంగన్వాడీ ఆవరణను పరిశీలించారు.

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..**

ప్రతి ఏడాదికి రెండు సార్లు మాత్రలు వేస్తారని తెలిపారు. నులి పురుగుల నియంత్రణ కోసం మాత్రలు వేయాలని సూచించారు. దీంతో పిల్లలు వివిధ అనారోగ్య సమస్యల నుంచి బయట పడతారని తెలిపారు. అన్నం తినకముందు, తిన్న తర్వాత చేతులు కడుక్కోవాలని పేర్కొన్నారు. కూరగాయలు, పండ్లు శుభ్రం చేసిన తర్వాత వినియోగించాలని తెలిపారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రమేష్, సర్పంచ్ పొన్నం లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి-జిల్లా కలెక్టర్

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జూలై 14 తెలంగాణ పత్రిక

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామ జనాభా అధికంగా ఉన్నందున తమ గ్రామానికి రెండవ రేషన్ దుకాణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన అమర్లపూడి వసంత రాణి తాను ఇంటర్ చేశానని, ఖాళీగా ఉన్న ప్రీ ప్రైమరీ ఆయా పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకోగా మెరిట్ లిస్ట్ లో పేరు ఉన్నా కూడా పోస్ట్ రాలేదని, ఆయా పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలం గొల్లగూడెంకు చెందిన జి. సురేష్ తన కుమారుడు గుండ్ల సాత్విక్ కు వైరా బీసీ మహాత్మ జ్యోతి బాపూలే స్కూల్ నందు సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్సిఓ బీసీ సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన డి.ఉపేంద్ర తనకు బ్లాక్ ఫంగస్ వచ్చి కంటిచూపు పోయిందని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీపీఎం, సదరంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దళితులకు జగిత్యాల డీఎస్పీ ఆఫీస్‌లోకి ప్రవేశం లేదా.?
# బాధితుల పట్ల డీఎస్పీ వివక్ష..!



-న్యాయం కోసం వస్తే కులం పేరుతో నిర్లక్ష్యమా?

జగిత్యాల, జూలై 13 (తెలంగాణ పత్రిక):

బాధల్లో ఉండి న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ మెట్లెక్కిన బాధితులకు వారికి మద్దతుగా వచ్చిన దళిత సంఘాల నాయకులకు జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి నుండి తీవ్ర అవమానం ఎదురైంది. దళితులకు డీఎస్పీ ఆఫీస్‌లోకి ప్రవేశం లేదన్నట్లుగా ఆయన ప్రవర్తించిన తీరు ఇప్పుడు జిల్లాలో తీవ్ర సంచలనంగా మారింది.

**ఘటన వివరాల్లోకి వెళ్తే:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం రామకిష్టపూర్ గ్రామంలో భూమి విషయంలో ముదిరాజ్ కులస్తుల మధ్య గొడవ జరిగింది. ఈ వివాదంలో బాధితులైన బోయిని లక్ష్మి ఆమె కుమారుడు బోయిని శోభన్ గతంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డిని ఆశ్రయించారు. డీఎస్పీ తన సంతకంతో ఈ కేసును మల్యాల సీఐకి రెఫర్ చేసినప్పటికీ స్థానిక పోలీసులు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పోలీసుల నిర్లక్ష్యంతో విసిగిపోయిన బాధితులు న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీని సంప్రదించారు. డీఎస్పీ కార్యాలయంలో తీవ్ర దురహంకారం. బాధితుల అభ్యర్థన మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ముఖ్య నాయకులు ముదిరాజ్ కులస్తులతో కలిసి జగిత్యాల డీఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. అయితే బాధితుల సమస్యను వినాల్సింది పోయి డీఎస్పీ పురుషోత్తం రెడ్డి తీవ్ర వివక్షతో మాట్లాడారు. కార్యాలయంలోకి రాగానే ముదిరాజ్ కులస్తుల గొడవతో మీ ఎమ్మార్పీఎస్ వాళ్లకు ఏం పని? మీకెందుకు ఇక్కడ చోటు? అంటూ ఘాటుగా అవమానపరిచేలా వ్యాఖ్యానించారు.



**అధికారుల దృష్టికి:**

శాంతిభద్రతలను కాపాడాల్సిన ఒక బాధ్యతాయుతమైన ఉన్నతాధికారే కుల వివక్ష చూపిస్తూ బాధితులకు అండగా వచ్చిన సంఘాలను అవమానించడం ఎంతవరకు సమంజసం దళితులు బాధితులు డీఎస్పీ ఆఫీస్‌కు రాకూడదా? ఈ ఘటనపై జిల్లా ఎస్పీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయడంతో పాటు సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాలు బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మార్పిస్ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం మాదిగ బెజ్జంకి సతీష్ మాదిగ నక్క సతీష్ మాదిగ బొల్లారపు దివాకర్ మాదిగ బోనగిరి కిషన్ మాదిగ సంగెపు ముత్తు మాదిగ బోల్లి అనిల్ మాదిగ పోడేటి సునీల్ మాదిగ మారంపల్లి శంకర్ మాదిగ తదితరులు ఈ సంఘటనలో ఉన్నారు.

# మల్లుపల్లి లో దారుణం

-నిద్రిస్తున్న సమయంలో తల్లి బిడ్డకు పాముకాటు.
-బిడ్డ మృతి.. తల్లికి ప్రథమ చికిత్స



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జులై 13



చిన్న శంకరం పేట మండలం మల్లుపల్లి గ్రామంలో రాత్రి నిద్రిస్తున్న తల్లి బిడ్డకు పాము కాటు వేసింది. గ్రామస్తుల కుటుంబీకుల వివరాలు ఇలా ఉన్నాయి. చిన్న శంకరంపేట మండలం మల్లు పల్లి గ్రామానికి చెందిన నాగరాజు కుటుంబీకులు రాత్రి నివాస గుడిసెలో నిద్రిస్తున్నారు. నిద్రిస్తున్న సమయంలో ఇంటిలోకి పాము వచ్చి నాగరాజు భార్య లావణ్యకు, కూతురు హారికను పాము కాటు వేసింది. లావణ్యకు రక్తం రా వడంతోఇరుగు పొరుగు వారు వచ్చి నార్సింగి లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు. హారిక అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. తల్లి లావణ్య చికిత్స పొందుతుంది. హారిక మల్లు పల్లి గ్రామంలో మూడో తరగతి చదువుకుంటుంది. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# డ్రగ్స్ అండ్ వ్యాక్సిన్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ నిర్వహణలో ఉత్తమ ప్రతిభకు తోట రాజ్‌కుమార్‌కు ఘన సన్మానం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 13, తెలంగాణ పత్రిక

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో డ్రగ్స్ అండ్ వ్యాక్సిన్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఫార్మసీ ఆఫీసర్ తోట రాజ్‌కుమార్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏంజెలా అల్ఫ్రెడ్ మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఏంజెలా అల్ఫ్రెడ్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన ఔషధాలు, వ్యాక్సిన్లు ఎలాంటి కొరత లేకుండా సమర్థవంతంగా నిర్వహించడంలో డ్రగ్స్ అండ్ వ్యాక్సిన్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఈ వ్యవస్థను సమర్థంగా నిర్వహిస్తూ ఉత్తమ పనితీరు కనబరిచిన ఫార్మసీ ఆఫీసర్ తోట రాజ్‌కుమార్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి ఉద్యోగులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగేంద్రబాబు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్లు యాదగిరి, తిరుపతి, సంజీవ్ తదితరులు పాల్గొని రాజ్‌కుమార్‌ను అభినందించారు.

# ఐఐఐటి బాసరకు ఎంపికైన మరో ఆణిముత్యం

గూడూరు మండల ప్రతినిధి:- జులై 13. (తెలంగాణ పత్రిక):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం నుండి త్రిబుల్ ఐటీ బాసరకి ఎంపికైన మరో ఆణిముత్యం. గూడూరు మండలంలోని గత విద్యా సంవత్సరం 2025-26 సంవత్సరంలో 100% రిజల్ట్ సాధించిన విషయం తెలిసినదే. గూడూరు గర్ల్స్ హై స్కూల్ పాఠశాల లోని మాలోతి దివ్య ఎస్ఎస్సిలో 547 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచింది. ఈ అమ్మాయి ఐఐఐటి బాసరలో సీటు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అమ్మాయిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల ఇలాంటి అవకాశాలు మరెన్నో కలవని గూడూరు ఎంఈఓ ఆడెపు సుజాత తెలిపారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆర్డీవోకు వినతిపత్రం అందజేత...బంటు సిపిఐ

మిర్యాలగూడ ప్రతినిధి//జులై 13:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో సర్వే నెంబరు 198వ భూమి ఆక్రమణకు గురి అవుతుందని మిర్యాలగూడ ఆర్డీవో కి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 198లో పోరంబోకు భూమి సుమారు 60ఎకరాల భూమి ఉన్నది వారు అన్నారు. ఆయొక్క భూమిలో కొంతమంది వ్యక్తులు పెద్దపెద్ద వృక్షాలను తొలగించి పెద్ద గుండ్లు రాళ్లు ను తొలగించి భూమిలోని మట్టిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని వారన్నారు. అంతే కాకుండా మట్టి ఎత్తిన తర్వాత ఆ భూమిని పొక్లిళ్లతో డోజర్లతో చదును చేసి కొంతమంది ఆ భూమిని ఆక్రమించుకుంటున్నారని వారు అన్నారు. ఆ స్థలాన్ని ఆక్రమించుకొని స్వేచ్ఛగా అందులో పంటలేసి అనుభవిస్తున్నారని సర్వే నెంబరు 198లో పోరంబోకు భూమిని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక పైన స్వాధీనం చేసుకుని భూ బకాసురుల వద్ద నుండి ఆ భూమిని కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విజ్ఞప్తి చేస్తుంది. ఇప్పటికే మన నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు లేక అనేక గ్రామాలలో ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలకు అవసరమైన స్థలాలు లేక చాలా గ్రామాలు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికి 198సర్వే నెంబర్లు 40 ఎకరాలు ఆక్రమణకు గురైందని వారన్నారు 198సర్వే నెంబర్ భూమిని పూర్తిస్థాయిలో ప్రభుత్వ అధికారులు పరిశీలన చేసి ఆ ప్రభుత్వ భూమిని కాపాడాలని వారన్నారు. మీ మెమోరాండం ఇచ్చిన వారిలో.ఏ నరహరి, బి నాగరాజు, ఏ మంగమ్మ, చిలకల గంగయ్య, తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యవంతమైన బాల్యానికి నులిపురుగుల నివారణే మార్గం

-మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల జులై 13 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

జగిత్యాల చిన్నారులు, విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణంలోని 40వ వార్డులో గల ఎస్వీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడవాల జ్యోతి మాట్లాడుతూ, పిల్లల శారీరక మరియు మానసిక ఎదుగుదలకు నులిపురుగులు ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని తెలిపారు. అపరిశుభ్రత, పారిశుధ్య లోపం కారణంగా పిల్లల కడుపులోకి చేరే ఈ పరాన్నజీవులు వారు తీసుకునే ఆహారం లోని పోషకాలను హరించి వేస్తాయని, దీనివల్ల రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు అందించనున్నట్లు తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని, తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ మాత్రలు వేయించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఏఎన్ఎం సిబ్బంది,ఆశా వర్కర్లు,అంగన్వాడీ కార్యకర్తలు,ఎస్వీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాల నిర్మూలనకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల కఠిన చర్యలు

-గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్న లక్ష్మీదేవిపల్లి పోలీసులు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 13



మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడంతో పాటు, గంజాయి వినియోగం, విక్రయం, రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లోతువాగు ప్రాంతంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన పోలీసులు గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు నిర్ధారణ కావడంతో వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టి కేసు నమోదు చేశారు. గంజాయి వల్ల కలిగే ఆరోగ్య, మానసిక, కుటుంబ మరియు సామాజిక దుష్పరిణామాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించి, భవిష్యత్తులో మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం గౌరవ న్యాయస్థానం ఆదేశాల మేరకు వారిని డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ, "మాదకద్రవ్యాల నియంత్రణలో పోలీసులు రాజీ పడే ప్రసక్తే లేదని, యువత భవిష్యత్తును కాపాడడం కోసం ఒకవైపు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరోవైపు చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు నిరంతరం కొనసాగిస్తామని వెల్లడించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి" అని హెచ్చరించారు. ప్రజలు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసులకు సహకరించాలని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో చుంచుపల్లి సీఐ ఆర్ వెంకటేశ్వర్లు, ఎస్సై అఖిల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి 202 దరఖాస్తుల రాక



-అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 13, తెలంగాణ పత్రిక

ప్రజావాణికి 202 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 202 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు పంపారు. ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో..**

సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 14 దరఖాస్తులు వచ్చాయి. సిరిసిల్ల ప్రజావాణికి 10, వేములవాడ ప్రజావాణికి 04 దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణిలో జడ్పీ సీఈఓ వెంకట మాధవరావు రావు, డీఆర్ఓ జయశ్రీ, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 13, తెలంగాణ పత్రిక

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అనంతపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో గ్రామ సర్పంచ్ శ్రీమతి గంగాధర కావ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గంగాధర కావ్య మాట్లాడుతూ, పిల్లల్లో నులిపురుగుల సమస్యను నివారించేందుకు ప్రభుత్వం చేపడుతున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నులిపురుగుల నివారణ ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు వారి శారీరక, మానసిక ఎదుగుదలకు కూడా తోడ్పాటు లభిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుదేవ్, ఉపాధ్యాయులు రాజశేఖర్, రోమాల వినయ్ కుమార్, అంగన్వాడీ టీచర్ గడ్డం భారతి, ఆశా కార్యకర్తలు లత, జాగిరి హారిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నట్టల మందుల పంపిణీ... మున్సిపల్ చైర్మన్ సుధా బాలు



మిర్యాలగూడ ప్రతినిధి// జూలై 13:(తెలంగాణ పత్రిక):-

వర్షాకాలంలో పిల్లలకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు మిర్యాలగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి చిలుకూరి సుధ బాలకృష్ణ 31వ వార్డులోని ఉర్దూ మీడియం పాఠశాల, మాడిసన్ పబ్లిక్ స్కూల్‌తో పాటు మరికొన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులకు వర్షాకాలంలో వచ్చే నత్తల పురుగుల నివారణ కోసం నట్టల గోలీలు డెవర్మింగ్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. పిల్లల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రతి చిన్నారికి తప్పనిసరిగా ఈ మందులు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పిల్లలు పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, స్వచ్ఛమైన తాగునీరు తాగడం, పోషకాహారం తీసుకోవడం ద్వారా వర్షాకాల వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని అవగాహన కల్పించారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ముధోల్: 13జూలై(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని మున్నూరు కాపు సంఘం నుండి కామాన్ వరకు సీసీ రోడ్డు పనులను సర్పంచ్ షబానా - ఏజాజోద్దీన్ సోమవారం ప్రారంభించారు. ఇటీవల ఎమ్మెల్యే రామారావు పటేల్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన నిధులతో పనులను ప్రారంభించమన్నా రు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. సీసీ రోడ్డు లేని కాలనీలో సీసీ రోడ్లను మంజూరు చేయించి వేయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా డ్రైనేజీలు లేని కాలనీలో డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నివారించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధికి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మున్నూరు కాపు సంఘం టౌన్ అధ్యక్షుడు భాస్కరోళ్ళ లవన్, వార్డ్ సభ్యులు ధర్మపురి శ్రీనివాస్,నాయకులు తాటివార్ రమేష్, శంకర్,జీవన్, బాబు, నరసయ్య, దశరథ్, నవీన్, సాయిలు తోపాటు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

-తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TWJF )సూర్యాపేట జిల్లా కమిటీ

తెలంగాణ పత్రిక ,సూర్యాపేట, జులై 13

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తయినప్పటికీ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అయితబోయినరాంబాబు గౌడ్, బుక్క రాంబాబు అన్నారు... ఎఔజీఖీ రాష్ట్ర కమిటీ మేరకు సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసిన అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ జాప్యం లేకుండా వెంటనే



అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, ఇచ్చిన హామీ ప్రకారంగా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు హెల్త్ స్కీమ్ ఏర్పాటు చేసి అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో జర్నలిస్టులకు ఉచిత వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టుల భద్రతకు కఠినమైన చట్టాలు తీసుకురావాలని, రైల్వే పాస్ ను పునరుద్ధరించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.., ఈనెల 15వ తారీఖున పైన పేర్కొన్న డిమాండ్ల సాధనకు హైదరాబాదు సమాచార భవన్ ముందు జరిగే ధర్నాను సూర్యాపేట జర్నలిస్టులందరూ విజయవంతం చేయాలని అధ్యక్ష కార్యదర్శులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఔజీఖీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు చలిగంటి పుల్లారావు,నాయకులు ఎరుకల సైదులు గౌడ్, వేల్పుల ప్రవీణ్, మోత్కూరి మధు బుక్క ఉపేందర్, మడ్డి మల్లేష్ బొడ్డు నాగరాజు, చిలకల వెంకట్, సుందర్ , జంపాల ఉపేందర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు..

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

-బీ పీ పరీక్షలు చేయించుకున్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 13, తెలంగాణ పత్రిక

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బందికి ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బీపీ పరీక్షలు చేయించుకున్నారు. సెర్ప్, ఎరిక్సన్ టీపీఏ బీమా సంస్థ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో యశోద హాస్పిటల్స్ మలక్ పేట్ హైదరాబాద్, శరత్ మాక్సీ విజన్, కరీంనగర్ వారి సహకారంతో ఉచిత సమగ్ర వైద్య శిబిరం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఉద్యోగులు తమ



ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జనరల్ ఫిజీషియన్, గుండె, స్త్రీ, నేత్ర వైద్య నిపుణులు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో



పాల్గొని ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ, డీపీఓ జయశీల తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం..

# ఎమ్మెల్యే బిఎల్ఆర్



-రైతులకు సకాలంలో సాగునీరు అందించడమే లక్ష్యం

-ఇరిగేషన్ పనులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి //జులై 13:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గ రైతులకు సాగునీరు సకాలంలో అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం రోజు ఇరిగేషన్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించరు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇరిగేషన్ పనుల పురోగతి, వివిధ ప్రాజెక్టుల స్థితిగతులు, పెండింగ్‌లో ఉన్న పనులు, అలాగే రైతుల అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన నూతన సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని అన్ని చెరువులు పూర్తి స్థాయిలో నీటిని పెంచాలి అని అదేశించారు. తద్వారా భవిషత్తులో రైతులకి బావులలో , బోర్లలో నీటి శాతం తగ్గకుండా ఉంటుంది అని సూచించారు. ఈ సందర్భంగా ప్రతి పనిని నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో చేపట్టాల్సిన కొత్త ఇరిగేషన్ ప్రతిపాదనలపై కూడా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో కలిసి మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో 11కోట్లతో నిర్వహిస్తున్న ఎన్ ఎస్ పి లెఫ్ట్ కెనాల్ మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని స్వయంగా తనిఖీ చేసి, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని కాలువ మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేసి, రైతులకు సకాలంలో సాగునీరు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వ్యవసాయాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి రైతుకు సాగునీటి సౌకర్యం మెరుగుపడేలా నిరంతరం అధికారులతో సమన్వయం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎస్.సి మల్లికార్జున రావు గారు , ఈఈ గోపినాథ్ గారు, ఈఈ మనోహర్ గారు , డిఈ లు జేఈ లు , ఏఈ తదితరులు పాల్గొన్నారు.



# వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: సీఐటీయూ డిమాండ్

తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 13

దమ్మపేట: గ్రామీణ పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఎన్నో ఏళ్లుగా మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ సంఘాల సహాయకుల (వీవోఏ) సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు.దవీవోఏల సమస్యల పరిష్కారం కోరుతూ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం దమ్మపేటలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో కార్యాలయ అకౌంటెంట్ భానుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వీవోఏల సమస్యలను పరిష్కరిస్తామని, నెలకు రూ.18 వేల వేతనం కల్పిస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. గ్రామ సంఘాల నిధుల నుంచే వేతనాలు పెంచేలా




చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామ సంఘానికి ట్యాబ్‌లు, అంతర్జాల సౌకర్యం కల్పించాలని, రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలు అందించాలని, పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో పనులు చేయాలనే నిబంధనను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, వీవోఏల సంఘం మండల నాయకులు ధనలక్ష్మి, జ్యోతి, శ్రీలత, ధమయంతి, వెంకటమ్మ, పద్మ, రోజా, వరలక్ష్మి, సుశీల, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యం.. పాడి గేదె మృతి, రైతు ఆవేదన

-వేలాడుతున్న విద్యుత్ తీగలు.. రైతుకు రూ.70 వేల నష్టం



వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 13 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి: విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే తన పాడి గేదె మృత్యువాత పడిందని వెల్దుర్తి గ్రామానికి చెందిన రైతు జీతయ్య గారి కృష్ణ ఆరోపించారు. సోమవారం గ్రామ శివారులో మేత మేస్తున్న సమయంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు తగలడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. గ్రామంలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగల గురించి పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఈ ఘటనతో తమకు సుమారు రూ.70 వేల మేర ఆర్థిక నష్టం వాటిల్లిందని తెలిపారు. మృతి చెందిన పాడి గేదెకు తగిన నష్టపరిహారం అందజేయడంతో పాటు బాధ్యులైన విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామంలో వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే మరమ్మతు చేసి, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఫోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

-రూ.10,000 జరిమానా

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 13

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఫోక్సో కేసులో నిందితుడు ఎదునూరి వీరయ్యపై నేరం రుజువుకావడంతో, భద్రాద్రి కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా ౘ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎస్. సరిత సోమవారం తీర్పు వెలువరించారు. నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించారు. కేసు వివరాల ప్రకారం, 2025 జూన్ 10న పాల్వంచ మండలం రెడ్డిగూడెం శివారు ప్రభాత్ నగర్‌లో నివాసముంటున్న ఆరు సంవత్సరాల బాలికను అదే గ్రామానికి చెందిన ఎదునూరి వీరయ్య లైంగికంగా వేధించాడు. ఈ ఘటనపై బాలిక తల్లి పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి సబ్ ఇన్‌స్పెక్టర్ బి. సురేష్ కేసు నమోదు చేశారు. తదుపరి పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ దర్యాప్తు చేపట్టి, సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసి, దర్యాప్తు పూర్తి అనంతరం కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా కోర్టు మొత్తం 13 మంది సాక్షులను పరీక్షించింది. సమర్పించిన సాక్ష్యాధారాల ఆధారంగా నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించి కోర్టు పై విధంగా శిక్ష విధించింది. ఈ కేసులో ప్రభుత్వ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి పి.వి.డి. లక్ష్మి వాదనలు వినిపించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎస్. వీరభద్రం, కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఆర్. వేణు కేసు విచారణలో సమన్వయం చేసి సహకరించారు.

## చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి

-సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్



ముధోల్: 13జూలై(తెలంగాణ పత్రిక)

1-19 ఏండ్ల గల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు తప్పని సారిగా వేయించాలని అష్ట గ్రామ సర్పంచ్ రావుల లావణ్య - శ్రీనివాస్ అన్నారు. సోమవారం నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు సర్పంచ్ ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎదుగుతున్న చిన్నారులకు ఈ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పేగు పురుగుల నివారణకు ఆల్బెండజోల్ ఎంతో అవసరమన్నారు. తమ పిల్లలకు తల్లిదండ్రులు ఆల్బెండజోల్ కచ్చితంగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గంగామణి, అంగన్వాడీ టీచర్లు దమయంతి, సంగీత, ఆయా సుజాత, ఆశ వర్కర్స్ లలిత, సుగుణ, కవితలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 114 దరఖాస్తులు స్వీకరణ

-అర్జీలను సత్వరమే పరిష్కరించాలి
-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ,జులై 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లోనిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 114 దరఖాస్తులను స్వీకరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులను కలెక్టర్ స్వయంగా వారి సమస్యలను తెలుసుకున్నారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పెండింగ్ దరఖాస్తుల పై ఆరా తీశారు. తహసీల్దార్ లు, ఆయా శాఖల అధికారులు ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులతో పాటు, ఆయా సంక్షేమ, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, గిరి, పీడీసీ రవితేజ, పాండు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆ పార్టీలో ఆమెదే పెత్తనం...?

-జూనియర్లకు అండగా... సీనియర్లకు దండగా మారిందా నాయకత్వం?
-పార్టీలో పెరుగుతున్న అసంతృప్తి... హైకమాండ్ దృష్టికి ఫిర్యాదుల యోచన?



ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర రాజకీయాల్లో క్రమంగా బలపడుతుందని భావిస్తున్న ఆ పార్టీలో అంతర్గత విభేదాలు తెరపైకి వస్తున్నాయనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీలో ఇటీవల చేరిన జూనియర్ నాయకులకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, తొలి నుంచే పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్ నాయకులను పక్కన పెడుతున్నారనే అసంతృప్తి కొందరిలో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఓ మహిళా నాయకురాలి వ్యవహార శైలిపై పలువురు సీనియర్ నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారనే ప్రచారం జోరందుకుంది. పార్టీకి సంబంధించిన కీలక నిర్ణయాలు, నియామకాలు, కార్యక్రమాల నిర్వహణలో ఆమెదే తుది మాటగా మారిందని, సీనియర్ల అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యం లభించడం లేదని అంతర్గతంగా చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. పార్టీలో ఇటీవల చేరిన నేతలకు ప్రాధాన్యం పెరగడం, మొదటి నుంచి పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న సీనియర్లను పట్టించుకోవడం లేదనే భావన బలపడుతోందని సమాచారం. ఈ పరిణామాలపై అసంతృప్తితో ఉన్న కొందరు నాయకులు పార్టీ హైకమాండ్‌కు పూర్తి వివరాలతో ఫిర్యాదు చేయాలని యోచిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. పార్టీలో నెలకొన్న పరిస్థితులపై ఇప్పటికే కొందరు కీలక నాయకులు అంతర్గతంగా చర్చలు ప్రారంభించినట్లు తెలిసింది. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో పార్టీపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు, ఈ ప్రచారంపై పార్టీ అధికారికంగా ఎలాంటి స్పందన ఇవ్వలేదు. అయితే పార్టీలో నెలకొన్న ఈ పరిణామాలు రాజకీయంగా ఆసక్తికరంగా మారాయి. హైకమాండ్ ఈ అంశంపై ఎలా స్పందిస్తుంది? సీనియర్ల అసంతృప్తికి పరిష్కారం చూపుతుందా? లేక నాయకత్వంపై వస్తున్న విమర్శలను కొట్టిపారేస్తుందా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

## 10వ వార్డులో 'సర్' ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

-ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసిన కౌన్సిలర్ సిరిగిరి సంగీత-శ్రీకాంత్
-కౌంటర్ లను పరిశీలించిన తహశీల్దార్ జయంత్ కుమార్, ఆర్.ఐ.లు శ్రీనివాస్, శ్రీధర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 13, తెలంగాణ పత్రిక

ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ(ఎస్.ఐ.ఆర్) ప్రక్రియలో భాగంగా సోమవారం వేములవాడ పట్టణంలోని 10వ వార్డు ఓల్డ్ అర్బన్ కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద స్థానిక కౌన్సిలర్ సిరిగిరి సంగీత-శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సర్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వార్డులోని ఓటర్లు ప్రత్యేక కేంద్రం వద్దకు వచ్చి దరఖాస్తు ఫారంలను నింపి బి.ఎల్.వోలకు అందించేలా ఏర్పాట్లు చేశారు. దీంతో వార్డులోని ఓటర్లు పెద్ద



సంఖ్యలో తరలివచ్చి అక్కడికక్కడే దరఖాస్తులు నింపి బీఎల్ఓ లకు అందజేశారు. విషయం తెలుసుకున్న స్థానిక తహశీల్దార్ జయంత్ కుమార్ ప్రత్యేక కౌంటర్ వద్దకు వచ్చి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి బి.ఎల్.ఓ తో పాటు ఓటర్లకు సర్ ప్రక్రియకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించాలని కోరారు. ఈ క్రమంలో సర్ ప్రక్రియ సాఫీగా సాగేలా, దరఖాస్తు ఫారంలు నింపడంలో వార్డ్ లోని ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసిన కౌన్సిలర్ కు తహసీల్దార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు ఈ కౌంటర్ల ఏర్పాటుకు ముందు సర్ ఫారంలను ఎలా నింపాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇప్పుడు ఈ కౌంటర్ల ఏర్పాటుతో ప్రక్రియ చాలా సులభంగా మారిందని కౌన్సిలర్ చేసిన ఏర్పాట్ల పట్ల వార్డ్ ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీనివాస్, శ్రీధర్, బి.ఎల్.ఓలు మీనాక్షి, హసీనా, ఆర్పీ రఫియా, వార్డ్ ఆఫీసర్ రహీంతో పాటు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ వద్ద నిరసన

-అక్రిడిటేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి
-ఆల్ ఇండియా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్

కామారెడ్డి, జూలై 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం అర్హులైన ప్రతి పాత్రికేయుడికి వెంటనే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, ఇంటి స్థలాలు కేటాయించి హెల్త్ కార్డుల సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ జిల్లా అధ్యక్షులు డి.ఎల్.ఎన్. చారి.కామారెడ్డి కన్వీనర్ గర్దాస్ చంద్ర శేఖర్,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డి.ఎల్.ఎన్. చారి మాట్లాడుతూ ,రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే అక్రిడిటేషన్ కార్డులు



మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించడంతో పాటు సంక్షేమ పథకాలు అందించి, అర్హులైన సీనియర్ జర్నలిస్ట్ లకు 15 వేలు పెన్షన్ పథకం,హెల్త్ కార్డుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల హక్కులు, గౌరవం, భద్రత, సంక్షేమ పరిరక్షణ కోసం ఈ నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి జర్నలిస్టుకు ఆల్ ఇండియా జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ నిజామాబాద్ జిల్లా శాఖ తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతే మా బలంహక్కుల సాధనే మా లక్ష్యంఅని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి తరలివచ్చి ధర్నాకు మద్దతు తెలిపిన జర్నలిస్టులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయని డి.ఎల్.ఎన్. చారి ఆరోపించారు. జర్నలిజంతో సంబంధం లేని వ్యక్తులకు కూడా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసి నిజమైన పాత్రికేయులకు అన్యాయం చేశారని విమర్శించారు. ఇప్పటివరకు అక్రిడిటేషన్ కార్డులు పొందిన వారందరి పూర్తి జాబితాను బహిరంగంగా విడుదల చేయాలని, మొత్తం వ్యవహారంపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, సీనియర్ పాత్రికేయులు, జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో పాల్గొని ప్రతి ఒక్కరు ఓటు హక్కు కాపాడుకోవాలి

-గ్రామ పంచాయతీ లో అన్ని రాజకీయ పార్టీ ల సమావేశంలో..సర్పంచ్ సరస్వతి రవి నాయక్

మిర్యాలగూడ ప్రతినిధి// జూలై 13:(తెలంగాణ పత్రిక):-

భగ్య గోపసముద్రం తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించి గ్రామ సర్పంచ్ సరస్వతి రవి నాయక్ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్నట్లు, అందులో ప్రతి ఒక్కరు పాల్గొని వారి ఓటు హక్కు వివరాలు బి ఎల్ ఓ కు తెలిపి ఓటును కాపాడుకోవాలని తెలిపారు.



ఇతర వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైన వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా, మరణించిన లేదా అనర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపునకు కూడా సంబంధిత వివరాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రాజకీయ పార్టీల నాయకులు ప్రజలకు అవగాహన కల్పించి, ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో పేరు నమోదు అయ్యేలా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, కాంగ్రెస్ అసెంబ్లీ యూత్ కార్యదర్శి నాగునాయక్, ఉప సర్పంచ్ చిట్టీ బాలునాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, బీజేపీ అధికార ప్రతినిధి రాజశేఖర్, సిపిఎం శాఖ కార్యదర్శి ధనవత్ రవినాయక్, మరియు వివిధ పార్టీల నాయకులు నరేష్ నాయక్, లచ్చు నాయక్,తదితరులు పాల్గొన్నరు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి






-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,జులై 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కామారెడ్డిజిల్లాలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ప్రతి అర్హత కలిగిన చిన్నారికి చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా అల్బెండాజోల్ మాత్రలు అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, కిశోరులకు సంవత్సరానికి రెండుసార్లు అల్బెండాజోల్ మాత్ర ఇవ్వడం ద్వారా నులిపురుగుల సమస్యను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. నులిపురుగుల కారణంగా పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక ఎదుగుదల మందగించడం, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన 2,46,177 మంది ప్రతి చిన్నారులకు , ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్ర అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు తప్పనిసరిగా మాత్ర వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు. జూలై 20న నిర్వహించే మాప్-అప్ డే సందర్భంగా మొదటి విడతలో మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లలకు తప్పనిసరిగా మాత్రలు అందచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. జె.వెంకటి,ప్రోగామ్ అధికారి డాక్టర్.రోహిత్ కుమార్,కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, స్థానిక కౌన్సిలర్ అఖిల, జిల్లా విద్యాశాఖాధికారి మల్లికార్జున్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ చందన ప్రియ, ఎంఈఓ ఎల్లయ్య, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు వై. మాధవి, వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**-అక్రిడిటేషన్ ప్రక్రియలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలి**

**-టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా శాఖ**




**కామారెడ్డి , జులై 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మీడియా అక్రిడిటేషన్ కార్డులు త్వరితగతిన జారీ చేయడంతో పాటు, ఇటీవల జరిగిన అక్రిడిటేషన్ ప్రక్రియలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఉన్న అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కామారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసింది. వినతిపత్రంలో జిల్లాలో పనిచేస్తున్న పలువురు అర్హులైన జర్నలిస్టులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ కాలేదని పేర్కొన్నారు. మరోవైపు అర్హతలపై సందేహాలు ఉన్న కొందరికి కార్డులు మంజూరైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. దీంతో నిజాయితీగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పారదర్శకంగా పునఃసమీక్షించి, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. ప్రజాసేవలో నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా ఇండ్ల స్థలాలు కేటాయించాలని, ఉచిత బస్ పాసులు అందించాలని, ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డులు మంజూరు చేసి రాష్ట్రంలోని అత్యధిక ఆసుపత్రుల్లో వాటిని వినియోగించుకునే అవకాశం కల్పించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి, తమ వినతులపై జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో మోహన్, తిరుపతి రెడ్డి, సాయిలు, నరసింహులు, అనిల్, బద్రి, నరేష్, రాజు, లింగం, మహమ్మద్ నయీమ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిజాంసాగర్ చౌరస్తా వద్ద స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ధర్నా

**కామారెడ్డి, జులై 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసినందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ఎస్సీ ఎస్టీ , బిసి ఈ బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అందుతుందని టీజీవిపి కామారెడ్డి జిల్లా నాయకులు సంజయ్ ఆరోపించారు ఫీజు రీఎంబర్స్మెంట్ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి అన్ని కళాశాల విద్యార్థులతో కలిసి న్యూ బస్టాండ్ నుండి నిజాంసాగర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు అలాగే సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీఎంబర్స్మెంట్ స్కాలర్షిప్ లపై ఆధారపడి చదువుకుంటున్నారని ఆయన తెలియజేశారు అలాగే పది రోజుల కిందట 100 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేస్తామని ఇప్పటికీ విడుదల చేయలేని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దగ్గర్నే విద్యాశాఖను పెట్టుకున్నరు కాబట్టి పెను వెంటనే 11 వేల కోట్ల బకాయిలు గా ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రత్యేక 2 లక్షల మంది విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేస్తున్నాదని 4.5 లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెనువెంటనే పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఈరోజు టీజీవీబీ ఆధ్వర్యంలో కామారెడ్డి గడ్డ నుంచి 500 మంది విద్యార్థులతో హెచ్చరించడం జరుగుతుంది . వెంటనే విడుదల చేయకపోతే 5000 మంది విద్యార్థులతో అసెంబ్లీ ముట్టడించే వరకు ఊరుకోమని చెప్పేసి టీజీవిపి కామారెడ్డి గడ్డి నుండి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సవాల్ విసిరుతుందని ఆయన డిమాండ్ చేశారు ఇప్పటికైనా కళ్ళు తెరుచుకుని బాకాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ ఖాన్ మోహన్ భరత్ ధనుష్ అఖిల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.


# సీఎం రేవంత్ రెడ్డిపై గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**గంగాధర, జూలై 13 (తెలంగాణ పత్రిక):**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సోమవారం గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రైతులు, బీఆర్ఎస్ నాయకులపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టేలా, ఆత్మహత్యలకు ప్రేరేపించేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుంకే రవిశంకర్ మాట్లాడుతూ, ఈ నెల 11న జరిగిన సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, కన్నెపల్లి పంపుల ద్వారా సాగునీటిని విడుదల చేయబోమని ముఖ్యమంత్రి పేర్కొన్నారని తెలిపారు. అలాగే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని ఆరోపించారు. నీళ్లు అడిగేవారు కన్నెపల్లి వద్ద బండ కట్టుకుని దూకాలని అన్నట్లుగా ముఖ్యమంత్రి మాట్లాడటం ఆయన హోదాకు తగదని విమర్శించారు. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టేలా, ఆత్మహత్యలకు ప్రేరేపించేలా ఉన్నాయని పేర్కొంటూ, సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. తెలంగాణ రైతాంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతోందని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు విడుదల చేసే అవకాశం ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగా నీటి విడుదలను నిలిపివేస్తోందని ఆయన ఆరోపించారు. రైతుల ప్రయోజనాల కోసం అవసరమైతే తమ రక్తాన్ని సైతం ఇవ్వడానికి బీఆర్ఎస్ నాయకులు సిద్ధంగా ఉన్నారని, తెలంగాణ రైతాంగాన్ని కాపాడేందుకు చివరి వరకు పోరాడతామని సుంకే రవిశంకర్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి వెంటనే సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గల్ఫ్‌లో యుద్ధ జ్వాలలతో ఒక్కసారిగా పెరిగిన క్రూడాయిల్ ధరలు



అమెరికా, ఇరాన్ మధ్య రాజుకున్న నిప్పు గల్ఫ్ ప్రాంతమంతా విస్తరిస్తోంది. ఇరాన్ తన సైనిక చర్యలను ఖతార్, యూఏఈ వంటి దేశాలకు కూడా విస్తరించడంతో అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీని తక్షణ ప్రభావం చమురు మార్కెట్‌పై పడింది. సోమవారం ట్రేడింగ్‌లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా 3 శాతానికి పైగా పెరిగాయి. హార్మూజ్ జలసంధి గుండా ఇంధన సరఫరాకు అంతరాయం కలుగుతుందనే భయాలు మళ్లీ బలపడటమే ఇందుకు ప్రధాన కారణం. అంతర్జాతీయ మార్కెట్లో సోమవారం ఉదయం ట్రేడింగ్‌లో బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ ధర 3.24 శాతం (2.46 డాలర్లు) పెరిగి బ్యారెల్‌కు 78.47 డాలర్లకు చేరింది. అదేవిధంగా, యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) క్రూడ్ కూడా 3.30 శాతం (2.36 డాలర్లు) లాభపడి బ్యారెల్‌కు 73.77 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది.

**హార్మూజ్ జలసంధిలో స్తంభించిన రవాణా**

ప్రపంచ చమురు రవాణాలో ఐదో వంతు, ముఖ్యంగా ముడిచమురు, ద్రవీకృత సహజవాయువు (ఎల్ఎన్‌జీ) ఎగుమతులకు హార్మూజ్ జలసంధి అత్యంత కీలకమైనది. అనుమతి లేని నౌకపై దాడి చేశామని, ఈ జలమార్గాన్ని మూసివేస్తున్నామని ఇరాన్ ప్రకటించింది. మరోవైపు, వాణిజ్య నౌకల రాకపోకల కోసం జలసంధి తెరిచే ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అయితే, షిప్-ట్రాకింగ్ డేటా సంస్థ 'కెప్లర్' నివేదిక ప్రకారం, ఆదివారం కేవలం ఆరు నౌకలు మాత్రమే ఈ మార్గంలో ప్రయాణించాయి. ఇది గత ఐదు వారాల్లో అత్యంత కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం.

**ప్రశ్నార్థకంగా శాంతి ఒప్పందం**

ఈ కొత్త ఘర్షణలతో గత నెల వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య కుదిరిన తాత్కాలిక శాంతి ఒప్పందం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

# ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల కల సాకారం

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్**



**కామారెడ్డి ,జులై13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా బిబిపేటమండలంలోని మాందాపూర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇల్లు ప్రొసిండింగ్ పత్రాన్ని సర్పంచ్ హరీశ్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ కలిసి లబ్ధిదారు ముదాం సరస్వతికి మంజూరు పత్రం అందజేశారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తుందన్నారు గుడిసెలు, తాత్కాలిక నివాసాలు లేని రాష్ట్రంగా తెలంగాణను మార్చాలనే లక్ష్యంతో ప్రజా పాలన లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఈ సామాజిక విప్లవ కార్యక్రమం రాష్ట ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందన్నారు అర్హులైన కుటుంబానికి గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగు బాయి,వార్డ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రోడ్డ లావణ్య బాబు,గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రోడ్డ రాజు, రాజిరెడ్డి, గంగారాములు, చింతకుంట రాజు రెడ్డి,బొంద శివ, సలీం, శ్రీనివాస్, శంకరయ్య, బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో నులిపురుగులదినోత్సవం



**కామారెడ్డి ,జూలై 13,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డ్ లింగాపూర్ గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం లోసోమవా రం కేంద్రంలో ని పిల్లలకు జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్బంగా డివార్మింగ్ మాత్రలు వేసి నట్టాల నివారణ కుఇది తోడ్పడు తుంది అని మిడ్ లెవెల్ హెల్త్ ప్రమోటర్ శ్రావ్య పంపిణీ చేసి,నట్టాల వల్ల పిల్లల్లో జీర్ణ సంబంధి తవ్యాధులు పెరిగి ఆకలి నశిస్తుంది అని చెప్పా రు.ఈ కార్యక్ర మంలో ఏ.ఎన్. ఎం కవి త,అంగన్వాడి టీచర్ ఉమారాణి వైద్య,ఆశ వర్కర్ జ్యోతి తల్లులు పాల్గొన్నారు.

# దోమకొండ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి 3 కోట్ల మంజూరు



**కామారెడ్డి ,జూలై 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాదోమకొండ గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు సర్పంచ్ నరసయ్య తెలిపారు. ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ని కలిసి సమస్యపై చర్చించగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, దీంతో పారిశుధ్య పనులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం

GENERAL NEWS

## గంభీరావుపేటలో మీ సేవ కేంద్రాలల్లో అధిక వసూళ్లు

-ధనార్జనే ధ్యేయంగా దోపిడీ.





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 13

గంభీరావుపేట మండల కేంద్రంలోని కొన్ని మీ సేవ కేంద్రాలల్లో ప్రభుత్వ నిర్ణయించిన రుసుములకు మించి అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివిధ ధృవపత్రాలు, దరఖాస్తులు, ఆన్‌లైన్ సేవల కోసం ప్రజల నుంచి అదనపు చార్జీలు వసూలు చేస్తున్నట్లు పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలకు వెళితే గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామానికి చెందిన ఓ మహిళ ఆన్లైన్లో దరఖాస్తుకై మీసేవ కేంద్రానికి రాగా మీ సేవ కేంద్రం నిర్వాహకులు ఆన్లైన్ చేసిన 180 రూపాయలు తీసుకోవలసి ఉండగా 350 రూపాయలు వసూలు చేశారు. మీసేవ కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా, నిర్ణీత రుసుముతో అందించాల్సిన కేంద్రాలు కొందరికి ధనార్జనే ధ్యేయంగా మారాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధిక వసూళ్లపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే తాసిల్దార్ మారుతి రెడ్డిని వివరణ కోరగా మీ సేవల అధిక వసూళ్ల విషయం నా దృష్టికి వచ్చింది. సంబంధిత ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేస్తే ఉన్నత అధికారులకు తెలిపి అట్టి మీసేవలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విద్యార్థునుల ప్రతిభను గుర్తించి నగదు బహుమతి అందజేత

-ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయి
-బాలికలు చదువుతో అన్ని రంగాల్లో ముందుకు సాగాలి
-కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



కామారెడ్డి , జూలై 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో గత సంవత్సరం ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శ్రీరామ్ చిట్స్ వారు నిర్వహించిన నగదు బహుమతుల ప్రదానోత్సవం, సన్మాన కార్యక్రమంలో గౌరవ కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు విద్యార్థినుల ప్రతిభను గుర్తించి నగదు బహుమతి ఇవ్వడం సంతోషం అని, ప్రస్తుతం కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయనీ, వాటిని సరిగ్గా వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలని, ముఖ్యంగా బాలికలు చదువుతో అన్ని రంగాల్లో ముందుకు సాగాలనీ అన్నారు.

## కామారెడ్డిమున్సిపల్ వాటర్మన్కు పాముకాటు ఆస్పత్రిలో చికిత్స

కామారెడ్డి , జూలై 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిమున్సిపాలిటీ లో విధుల్లో ఉన్న వాటర్మన్ను పాము కాటు వేసింది. ఈ ఘటన సోమవారం కామారెడ్డి మున్సిపాలిటీలో జరిగింది. కామారెడ్డి మున్సిపాలిటీలో వాటర్ సెక్షన్‌లో వాల్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్యామల శ్రీనివాస్ పాము కాటుకు గురయ్యారు. ఉదయం ఎప్పటిలాగే వాటర్ ట్యాంకుల వద్ద పని చేస్తుండగా అతన్ని పాము కాటేసింది. వెంటనే అప్రమత్తమైన తోటి సిబ్బంది హుటాహుటిన శ్రీనివాస్ను జీజీహెచ్కుతరలించారు. ప్రస్తుతం అతనికి చికిత్స కొనసాగుతోంది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని శ్రీనివాస్ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని, మున్సిపాలిటీ తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. మున్సిపల్ సిబ్బంది సంక్షేమమే తమకు ఎల్లప్పుడూ ముఖ్యమని ఛైర్‌పర్సన్ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగుల ఆరోగ్యం, భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు.

## సిరిసిల్ల ప్రగతి ప్రస్థానం: నాడు ఆత్మహత్యల నిలయం.. నేడు దేశానికే దిక్సూచి!

తెలంగాణ పత్రిక ప్రతినిధి




ఒకప్పుడు ఆ నియోజకవర్గం పేరు వింటేనే గుండె తరుక్కుపోయేది. చేనేత కార్మికుల ఆత్మహత్యలు, ఆకలి కేకలు, వలసల చీకట్లు ఆ ప్రాంతాన్ని కమ్మేసాయి. నేతన్నల మగ్గాల చప్పుడు కంటే, వారి కుటుంబాల రోదనలే ఎక్కువగా వినిపించేవి. కానీ, కాలం మారింది, నాయకత్వం మారింది. నాటి సంక్షోభాల నిలయం, నేడు దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఈ మహా పరివర్తన వెనుక ఉన్న ఏకైక సంకల్ప శక్తి, సిరిసిల్ల శాసనసభ్యుడు కల్వకుంట్ల తారక రామారావు. సిరిసిల్ల రూపురేఖలను మార్చి, నేతన్నల జీవితాల్లో ప్రగతి వెలుగులు నింపిన ఆయన అద్భుత ప్రస్థానంపై(తెలంగాణ పత్రిక) ప్రత్యేక కథనం. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సిరిసిల్ల అంటే సంక్షోభానికి నిలువుటద్దం. అప్పుల బాధతో, ఉపాధి లేక వందలాది మంది చేనేత కార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. అయితే, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సిరిసిల్ల నియోజకవర్గ బాధ్యతలను ఆయన స్వీకరించారు. కేవలం ఒక ప్రజాప్రతినిధిగా కాకుండా, ఆ ప్రాంత బిడ్డగా సిరిసిల్ల కష్టాలను శాశ్వతంగా తీర్చడమే తన ప్రథమ కర్తవ్యంగా భావించారు. కార్మికుల ఆకలి చావులను అరికట్టడమే లక్ష్యంగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల దుస్తులు, బతుకమ్మ చీరల తయారీ బాధ్యతలను సిరిసిల్ల నేతన్నలకే ఇస్తూ వారికి ఏడాది పొడవునా స్థిరమైన ఉపాధి కల్పించారు. చేనేత రక్షణ నిధి పథకం ద్వారా కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించారు. నూలు, రసాయనాలపై రాయితీలు అందించి మగ్గాల నిర్వహణ భారాన్ని తగ్గించారు. పాత మగ్గాల స్థానంలో ఆధునిక విద్యుత్ మగ్గాలు ప్రవేశపెట్టి, తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయం పొందేలా కార్మికులను సాంకేతికంగా బలోపేతం చేశారు. సిరిసిల్లను అంతర్జాతీయ వస్త్ర కేంద్రంగా మార్చాలనే సంకల్పంతో ఇక్కడ అంతర్జాతీయ ప్రమాణాలతో వస్త్ర పరిశ్రమల క్లస్టర్లను, దుస్తుల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. దీనివల్ల వేలాది మంది స్థానిక మహిళలకు, యువతకు ఉపాధి అవకాశాలు లభించాయి. ఒకప్పుడు బతుకుదెరువు కోసం ముంబై, సూరత్ వంటి నగరాలకు వలసలు పోయిన సిరిసిల్ల బిడ్డలు, నేడు స్వగ్రామానికి తిరిగి వచ్చి సగర్వంగా జీవిస్తున్నారు. కేవలం వస్త్ర పరిశ్రమనే కాకుండా, సిరిసిల్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారు. ఉన్నత సాంకేతిక విద్యా సంస్థలతో పాటు అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలను తీసుకువచ్చి స్థానిక విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారు. అత్యాధునిక వసతులతో కూడిన ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలను ఏర్పాటు చేసి, పేద ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. సుందరమైన రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల పునరుద్ధరణ ద్వారా సిరిసిల్ల నియోజకవర్గ పల్లెలను ప్రగతి నిలయాలుగా మార్చారు. కార్మికుల అంతరంగం పరిశీలిస్తే, ఒకప్పుడు మా బతుకులు చీకటి, చావడమే మాకు దిక్కు అనుకున్నాం, కానీ మా శాసనసభ్యుడు వచ్చిన తర్వాత మా మగ్గాలకు జీవం వచ్చింది, చేతులకు నిండా పని దొరికింది, ఇప్పుడు మేము ఎవరి ముందర చెయ్యి చాపడం లేదు, గౌరవంగా బతుకుతున్నాం అని సగర్వంగా ప్రకటిస్తున్నారు. సమర్థవంతమైన నాయకత్వం ఉంటే ఎలాంటి వెనుకబడిన ప్రాంతాన్నైనా ప్రగతి పథంలో నడిపించవచ్చని ఆయన నిరూపించారు. ఆకలి చావుల సిరిసిల్లను, ఆదర్శ సిరిసిల్లగా మార్చిన ఆయన కృషి అనన్యసామాన్యం. కేంద్ర ప్రభుత్వ అవార్డులు, దేశవ్యాప్త ప్రశంసలే దీనికి నిదర్శనం. సంకల్ప బలం, నిరంతర శ్రమ ఉంటే అసాధ్యమైనది ఏదీ లేదని చాటిన ఆయన ప్రస్థానం, నవ తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది.

## రుతుపవనాలు ముఖం చాటేశాయా? తెలుగు రాష్ట్రాల్లో 40 డిగ్రీలు దాటుతున్న ఎండలు..

చైనాలోని బావి తుఫాన్ ప్రభావంతో భారత రుతుపవనాలపై ప్రతికూల ప్రభావం పడుతున్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. రుతుపవన గాలులు దక్షిణ చైనా సముద్రం వైపు మళ్లడంతో భారత్‌కు తేమగాలుల రాక తగ్గి, బంగాళాఖాతంలో అల్పపీడనాల ఏర్పాటుకు ఆటంకం కలుగుతోంది. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలు తగ్గి ఎండల తీవ్రత పెరిగింది. ఏపీలో ఇప్పటివరకు 25 శాతం వర్షపాతం లోటు నమోదవగా, పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయిజులై 13: చైనాలోని బావి తుఫాన్ ప్రభావం.. భారత రుతుపవనాలపై తీవ్ర ప్రభావంగా పడనుంది. రుతుపవన గాలులు దక్షిణ చైనా సముద్రం వైపు మళ్లినట్లు వాతావరణ నిపుణుల అంచనా వేస్తున్నారు. భారత్ వైపు తేమగాలుల రాక తగ్గడంతో.. బంగాళాఖాతంలో అల్పపీడనాల ఏర్పాటుకు ఆటంకం కలుగుతుంది. ఈ నెల 16 లేదా 17న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వర్షాలు లేకపోవడంతో ఏపీలో పలు జిల్లాలలో ఎండలు మళ్లీ మండుతున్నాయి. పలు ప్రాంతాల్లో వాతావరణం రెండో వేసవిని తలపిస్తున్నాయి. నిన్న తిరుపతిలో 41 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. కోస్తా జిల్లాల్లో ఎండలతోపాటు వడగాడ్పులు ఠారెత్తిస్తున్నాయి. మరో రెండు మూడు రోజులు ఇదే పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని వాతావరణ అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 25 శాతం వర్షపాతం లోటు నమోదైంది తెలంగ ణలోనూ ఇదే పరిస్థితి.. ఎల్ నినో ప్రభావం తెలంగా ణ రాష్ట్రవ్యాప్తంగా కనిపిస్తుంది. దాదాపు అన్ని ప్రాంతాల్లో పొడి వాతావరణం నెలకొన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉష్ణోగ్రతలు వేసవిని తలపిస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిని దాటి నమోదవుతుండడంతో మళ్లీ ఉక్కపోత పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆదివారం ఖమ్మం సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, నల్లగొండ, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో గరిష్ఠంగా 38 డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించింది. వరంగల్, జనగామ, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, హనుమకొండ, భూపాలపల్లి, వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణపేట తదితర జిల్లాల్లో 37 నుంచి 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జులై 15 వరకు వాతావరణం ఈ విధంగానే ఉంటుందని తెలిపింది. జులై 19 తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ కేంద్రం తెలిపింది. కాగా ప్రస్తుతం రుతుపవన ద్రోణి శ్రీగంగానగర్, హిస్సార్, మీరట్, గోరఖ్‌పూర్ మీదుగా దక్షిణ అస్సాం వరకు కొనసాగుతుంది. దీంతో వచ్చే మూడు రోజులు అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఉత్తర, ఈశాన్య జిల్లాల్లో ఉపరితల గాలులు 40 నుంచి 50 కి.మీ వేగంతో, తెలంగాణ జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది

## అధికార దాహం మీదే కేటీఆర్: కేసీఆర్ కుటుంబ అరాచక పాలనపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజం



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ మరియు సోనియా గాంధీ గారు అని స్పష్టం చేశారు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో కుటుంబ సమేతంగా సోనియా గాంధీ గారి నివాసానికి వెళ్లి కృతజ్ఞతలు చెప్పిన విషయాన్ని కేటీఆర్ మరిచిపోయారా అని ఆయన ప్రశ్నించారు. అమాయక యువత, విద్యార్థుల బలిదానాలకు కారకులు మీరేనని, ఈ విషయంలో మీ బావ హరీశ్ రావును అడిగితే నిజాలు తెలుస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని, తెలంగాణకు కాపలాదారుగా ఉంటామని చెప్పిన కేసీఆర్ గారు, అధికారం చేజిక్కాక కేవలం తన కుటుంబానికే పదవులు కట్టబెట్టారని మండిపడ్డారు. రూ. 8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టింది మీ పాలనే అని చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పబ్‌లో తెల్లవారు జామున భారీ అగ్ని ప్రమాదం.. 27 మంది ఆహుతి

తెలంగాణ పత్రిక ప్రతినిధి



థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లోని నా లాడ్‌ప్రావో పబ్‌లో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో కనీసం 27 మంది మృతి చెందగా, పలువురు గాయపడి ఆసుపత్రులకు తరలించబడ్డారు. వేదిక సమీపంలోని సర్క్యూట్ బ్రేకర్ నుంచి పొగ రావడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి, అనంతరం పేలుడు సంభవించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది సుమారు అరగంటపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.బ్యాంకాక్, జులై 13: థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో సోమవారం తెల్లవారుజామున ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. బ్యాంకాక్‌లోని ఒక పబ్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 27 మంది మృతి చెందారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేలోపే ఈ విషాదం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. బ్యాంకాక్ ఉత్తర భాగంలోని నా లాడ్‌ప్రావో (ఛీు ఝుఎజూతీఝశీ) పబ్‌లో భారీ మంటలు చెలరేగడం, ప్రధాన ద్వారం నుంచి దట్టమైన పొగ వెలువడడం వీడియోలో కనిపించింది. మందపాటి నల్లటి పొగ ఆకాశంలోకి ఎగసిపడుతుండగా, పబ్‌లోని జనాలు అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించిన దృశ్యాలు వీడియోలో నమోదయ్యాయి. అర్ధరాత్రి సమయంలో ఈ అగ్నిప్రమాదం గురించి తమకు సమాచారం అందిందని అక్కడి పోలీసులు తెలిపారు. థాయ్‌లాండ్ ప్రధాన మంత్రి అనుతిన్ చార్న్‌విరాకుల్ ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షించారు. అనంతరం ప్రధాన మంత్రి అనుటిన్ చార్న్విరాకుల్ ఘటనాస్థలిలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ప్రమాదంలో 27 మంది మరణించారని, గాయపడిన పలువురిని ఆసుపత్రులకు తరలించినట్లు తెలిపారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. పబ్‌లో ప్రదర్శన ఇస్తున్న ఎబంఅఎఖుఅ తెలిపిన వివరాల ప్రకారం స్టేజ్ సమీపంలోని ఒక సర్క్యూట్ బ్రేకర్ నుంచి పొగ రావడం గమనించిన కొద్దిసేపటికే విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, అనంతరం ఒక పేలుడు శబ్దం వినిపించిందని, వెంటనే దట్టమైన పొగ పబ్ అంతటా వ్యాపించిందని చెప్పారు. మృతుల్లో చాలామంది పబ్ వెనుక భాగంలోని మరుగుదొడ్లలో (రెస్ట్‌రూమ్‌లలో) కనిపించారని అనుటిన్ తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది సుమారు అరగంట పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదం అనంతరం తీసిన ఫోటోల్లో కాలిపోయిన టేబుళ్లు, కుర్చీలు, పబ్ అంతర్గత భాగం తీవ్రంగా దెబ్బతిన్నట్లు కనిపించింది. ఇలాంటి విషాదకర ఘటనలు థాయ్‌లాండ్‌లో గతంలో కూడా చోటుచేసుకున్నాయి. 2022లో దేశ తూర్పు ప్రాంతంలోని ఒక మ్యూజిక్ పబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 14 మంది మరణించారు. అలాగే, 2009 జనవరి 1న నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బ్యాంకాక్‌లోని సాంటికా నైట్‌క్లబ్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 66 మంది మరణించగా, 200 మందికి పైగా గాయపడ్డారు. ఆ ప్రమాదం ఇండోర్ ఫైర్‌వర్క్స్ ప్రదర్శన కారణంగా సంభవించినట్లు అప్పట్లో భావించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143